
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక





వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫెన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయువలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060



సంపుటి : 1 సంచిక : 262 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులసెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 3 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 262 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 3 August 2024 PAGES : 8 PRICE : 5/-


## 2027నాటికి దేశవ్యాప్తంగా 25వేల జన ఔషధి కేంద్రాలు


- ఈ ఏడాది జూన్ నెలాఖరు నాటికి దేశవ్యాప్తంగా 12,616 కేంద్రాలు నెలకొల్పినట్లు వెల్లడి
- ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రూ.8.34కోట్ల మందులు
- అలాగే మచిలీపట్నంలో 07 జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు





## అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానం

- రూపకల్పనపై ఏపీ ప్రభుత్వం కసరత్తు
- కొత్త ఎక్సైజ్ పాలసీ అధ్యయనం కోసం నాలుగు టీంలు...
- ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం నాలుగు బృందాలు
- ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు
- రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు




**అమరావతి**

ఏపీలో అక్టోబరు 1 నుంచి కొత్త ఎక్సైజ్ విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది. ఇందులో భాగంగా నూతన మద్యం విధానం రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త విధానం రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం అధికారులతో కూడిన నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు ఉండనున్నారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లనున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, మద్యం షాపులు, బార్లు, ధరలు, మద్యం - మిగతా3లో



## పింగళి వెంకయ్య స్ఫురణకు వస్తూనే ఉంటారు...

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

పింగళి వెంకయ్య అందించిన స్ఫూర్తిని జాతి మరువదు

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో మన దేశానికి ఒక కేతనం ఉండాలనే తపనతో వెంకయ్య మువ్వన్నెలతో పతాకాన్ని తీర్చిదిద్దారు

ఆ జెండా నాడు, నేడు, ఎన్నడూ మన కీర్తి కేతనంగా ఎగురుతూనే ఉంటుంది

# రైతులకు 9 గంటల విద్యుత్

పగటి పూటే ఇవ్వాలని నిర్ణయం

నాణ్యమైన విద్యుత్ కు ఫీడర్ల సామర్థ్యం పెంచాలి

విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మెరుగు పరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ - మిగతా3లో




## వయనాడ్‌లో వందకు పైగా ఇండ్లు నిర్మిస్తాం

- బాధితులకు రాహుల్ గాంధీ భరోసా... వయనాడ్ ఘటన హృదయ విదారకం
- తాము ఎలాంటి సాయం చేసేందుకైనా వెనుకాడం
- ఇక్కడే ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తా
- కాంగ్రెస్ కుటుంబం ఇక్కడ 100కుపైగా ఇండ్లను బాధితులకు నిర్మించి ఇస్తుంది



## తక్షణమే రైతులకు బిందు సేద్యం అందించండి

- గత వైసీపీ ప్రభుత్వం రూ.1167 కోట్ల బకాయిలు పెట్టింది
- జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో బిందు సేద్యం నిర్వీర్యమైంది
- దేశంలో ముందున్న రాష్ట్రాన్ని దేశంలోనే చివరి స్థానంలోకి జగన్ ప్రభుత్వం తీసుకెళ్లింది
- కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా అందించే బిందు సేద్యం ఫండ్ కూడా జగన్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదు
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

రాష్ట్ర రైతుల కోసం వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులకు తక్షణమే రాయితీపై బిందు సేద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో రాయితీపై బిందు సేద్యం అమలుపై అధికారులతో మంత్రి అచ్చెన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో తక్షణమే రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.1167 కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో బిందు సేద్యం నిర్వీర్యమైందన్నారు. దేశంలో ముందున్న రాష్ట్రాన్ని దేశంలోనే చివరి స్థానంలోకి జగన్ ప్రభుత్వం - మిగతా3లో

# అమరావతి రైతులకు శుభవార్త

- సీఆర్డీఏలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు
- నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం
- అమరావతి రైతులకు మరో ఐదేళ్లు కౌలు చెల్లించాలని నిర్ణయం
- నాడు అమరావతి కోసం 30 వేల ఎకరాలు ఇచ్చిన రైతులు
- పదేళ్ల పాటు వారికి కౌలు చెల్లించాలని నాటి ప్రభుత్వం నిర్ణయం
- పదేళ్ల గడువు ముగియడంతో, మరో ఐదేళ్లకు పొడిగించాలని నేటి సమావేశంలో నిర్ణయం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ 36వ అథారిటీ సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 12 అంశాలపై చర్చించారు. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, ప్రస్తుత పరిస్థితిపై ముఖ్యమంత్రి మాట్లాడారు. గతంలో భూమి పొందిన వారు, మళ్లీ నిర్మాణాలు చేపట్టే అంశంపై సీఎం చర్చించారు. ఏపీ ఎడ్యుకేషన్ - మిగతా3లో



## 'ఎలక్టోరల్ బాండ్ల'పై సిట్ విచారణకు సుప్రీం నిరాకరణ

- రాజకీయ పార్టీలు, కార్పొరేట్ దాతల మధ్య 'క్విడ్ ప్రో కో' జరిగిందంటూ ఆరోపణ
- సాధారణ చట్టం కింద చర్యలు తీసుకునే మార్గాలు ఉన్నందున దీనిపై మాజీ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించడం సరికాదు
- ఆర్టికల్ 32 కింద ఈ దశలో జోక్యం చేసుకోలేం

# అమరావతి రైతులకు శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

హబ్‌గా కావడానికి ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. సంపద సృష్టికి కేంద్రాలుగా అమరావతిని మార్చేవారికి భూ కేటాయింపులు చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. టాప్ 10 కాలేజీలు, టాప్ 10 స్కూల్స్, టాప్ 10 ఆస్పత్రులు ఏర్పాటు కావాలని ఆదేశించారు. జీవో 207 ప్రకారం 8352 స్వేర్ కిలోమీటర్ల పరిధిలోనే రాజధాని ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

2014లో రాష్ట్ర విభజన అనంతరం ఏపీ ప్రభుత్వం అమరాతి రైతుల నుంచి రాజధాని కోసం 30 ఏకరాల భూమిని సేకరించింది. పదేళ్ల పాటు రైతులకు వార్షిక కౌలు చెల్లించాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పుడా పదేళ్ల గడువు పూర్తి కావడంతో, నేడు సీఎం చంద్రబాబు సీఆర్డీఏ సమావేశంలో కౌలు అంశంపై చర్చించారు. అమరావతి రైతులకు వార్షిక కౌలును మరో ఐదేళ్లకు పొడిగించాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. రైతు కూలీలకు మరో ఐదేళ్ల పాటు పింఛను చెల్లించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

**ఆ గ్రామాలను వెనక్కి తేవాలి..**

గతంలో గుర్తించిన విస్తీర్ణమే పరిధిగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను వెనక్కి తేవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ 5 జోన్‌పైనా అధికారులు చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేక నిర్ణయాలపై లోతైన సమీక్ష జరపాలని అధికారులు పట్టుబట్టారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, 4 లైన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అనంతరం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖామంత్రి నారాయణ మీడియాకు సీఆర్డీఏ అథారిటీ నిర్ణయాలు వెల్లడించారు.

**సీఆర్డీలో చర్చించిన కీలక అంశాలివే...**

రైతులు ఆరోజు సీఎం మీద నమ్మకంతో ఒక్క లిటిగేషన్ లేకుండా ఇచ్చారు

ఈ రోజు వారికి ఎంత కౌలు ఉందో అదే ఐదేళ్ల పాటు కొనసాగిస్తాం

అమరావతి పెన్షన్లు కూడా ఇదేలా మరో ఐదేళ్లు ఇవ్వాలని నిర్ణయం

సీఆర్డీఏకు 778 మంది ఉద్యోగులు ఉన్నారు



ఇప్పుడు 249 మంది ఉన్నారు.. అమరావతి రాజధాని నిర్మాణం మొత్తం పూర్తి చేయాలని నిర్ణయించాం

కాబట్టి 778 మందిని తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్నాం

గతంలో 47 మంది కన్సల్టెంట్స్ ఉన్నారు. వీరిలో 15 మంది వర్క్ పూర్తి అయిపోయింది

మిగిలిన వారినే తీసుకుంటాం

8352,69 చదరపు కిలో మీటర్లు అమరావతి పరిధి దాన్ని గత ప్రభుత్వం 6993.24చదరపు కిలో మీటర్లుకు తగ్గించింది

ఈరోజు అథారిటీలో గతంలో ఎంత ఉందో అంతే ఉండేలా చర్యలు తీసుకుంటాం.

దీని వల్ల పల్నాడు, బాపట్ల అథారిటీలు కూడా ఉంటాయి వాటి ఏరియా తగ్గుతుంది

క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్లుగా నిర్ణయించాం... వీటిలో 4 గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపింది

దీని వల్ల మాస్టర్ ప్లాన్ కొంత డిస్టబ్ అయ్యింది. దాన్ని తిరిగి సరిచేశాం

సింగపూర్ ప్రభుత్వంతో సీడ్ క్యాపిటల్ కట్టేలా నిర్ణయం జరిగింది. గత ప్రభుత్వం రద్దు చేసింది.

థారిటీ తిరిగి వారితో మాట్లాడాలని నిర్ణయించాం

అధికారులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బిల్డింగ్‌లు హైదరాబాద్ ఐఐటీకి వాటి పటిష్టతపై పరిశీలనకు ఇచ్చాం

ఐకానిక్ బిల్డింగ్‌లు చెన్నై ఐఐటీ వారికి పటిష్టతపై అధ్యయనానికి ఇచ్చాం. వారి రిపోర్టు బేస్ చేసుకొని ముందుకు వెళ్లాలని నిర్ణయించాం

కరకట్ట రోడ్డు ఫోర్ లైన్ అని టెండర్ ఇచ్చాం. గత ప్రభుత్వం టూలైన్ చేసింది

ఇప్పుడు ఆ రోడ్డును ఫోర్ లైన్‌లు కింద పిలిచి డివైడర్‌తో నిర్మించడానికి టెండర్ పిలవాలని అథారిటీ నిర్ణయించింది

గ్రిడ్ రోడ్లలో తూర్పు నుంచి పడమరకు ఈ 1, ఈ2 ఇలా కలుస్తాయి, ఈ5, ఈ11, ఈ13, ఈ15 రోడ్లను కూడా నేషనల్ హైవేకి కలపాలని నిర్ణయించాం

హిల్స్ ఉన్న చోట వాటి పక్క నుంచి నేషనల్ హైవేకు కలిపేలా ఏడాదిలో వాటిని పూర్తిచేయాలని నిర్ణయించాం.

నాలుగు లైన్లు కరకట్ట రోడ్డు రాజధాని పరిధి చివర వరకూ ఉంటుంది

మరో ఆరు బ్రిడ్జిలు కృష్ణారివర్‌లో వస్తున్నాయి వీటన్నింటిని ఐకానిక్ బ్రిడ్జ్‌గా నిర్మించాలని సీఎం చంద్రబాబు అన్నారు

ఇబ్రహీంపట్నం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ పై మరోసారి స్టడీ చేయమన్నారు

130 మందికి ఇప్పటికే సైట్ల ఇచ్చాం. ఆ అధికారులతో మాట్లాడి ఎవరు యాక్టివ్‌గా ఉన్నారు ఎవరు ఇన్ యాక్టివ్‌గా ఉన్నారు వారితో మాట్లాడుతాం.

బిట్స్ పిలాని లాంటి సంస్థలతో మాట్లాడాలని చెప్పారు

సీడ్ యాక్సిస్ రోడ్డుపైనా రైతులతో మాట్లాడాం. అక్కడ ల్యాండ్ పూలింగ్ ఆఫీసు కూడా పెట్టాం

217 చదరపు కిలో మీటర్లకు అందరికీ ఒకటే పాలసీ ఇవ్వడం జరిగింది సీఎం ఇదే వారికి చెప్పమన్నారు

అన్ని సంస్థలు తిరిగి రావడానికి విల్లింగ్‌తో ఉన్నారు వారికి మరో రెండేళ్లు టైం పొడిగిస్తున్నాం

ఆర్ ఫైవ్ జోన్‌పై ఇంకా పూర్తి అవగాహనకు రాలేదు దానిపై లీగల్‌గా స్టడీ చేస్తాం.

ఇప్పుడు కూడా తొమ్మిది నగరాలు ఇక్కడ ఉన్నాయి అవి కొనసాతాయి

నావీ ముంబైకి 2017లోనూ వెళ్లాను. ఫైనాన్సియల్‌గా ఎలా చేస్తున్నారని అడిగాం

ఇప్పుడు ల్యాండ్ పూలింగ్ లాంటి సిస్టం తెచ్చి ముందుకు తీసుకువెళ్తున్నారు

ఈరోజు వారి వద్ద రూ.7 వేల కోట్లు డిపాజిట్ ఉంది... వారు పేదలకు ఈడబ్ల్యూఎస్ కడుతున్నారు.

26.5 లక్షలు నిర్మాణానికి వారు కట్టాల్సి ఉంటుంది... దశలవారీగా వారు కడతారు ముంబై లాంటి ప్రాంతాల్లో ఇది ఎఫర్డబుల్ హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును సీఎం టేకప్ చేయమన్నారు.. మిడిల్ ఇన్ కం వారికి హౌసెస్ కట్టమన్నారు.. ఎంఐజీ, ఎల్ఐజీల తరహాలో కట్టాలన్నారు సీఆర్డీఏ కమిషనర్ ర్యాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటిని తోడేస్తామన్నారు చెన్నై ఐఐటీ బృందం చూశాక అ పని చేయాలని సూచించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# క్యాడర్‌కు పదవులు ఇచ్చేందుకు కసరత్తులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పార్టీలు తమ విజయం కోసం కృషి చేసిన క్యాడర్ కు పదవులు ఇచ్చేందుకు కసరత్తులు ప్రారంభించాయి. రెండు నెలల్లోగా విడతల వారీగా పోస్టులను క్యాడర్ కు ఇచ్చేయాలని మూడు పార్టీలు నిర్ణయించుకున్నాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నానినేటెడ్ పోస్టుల భర్తీని విడతల వారీగా చేపట్టాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. ఈ క్రమంలోనే మూడు పార్టీల్లోనూ పార్టీ కోసం పని చేసిన నేతలు, కార్యకర్తల సమాచార సేకరణ దాదాపుగా పూర్తి చేశారు. కూటమలో భాగంగా మూడు పార్టీల్లోని కీలక నేతలు పోటీ చేయలేకపోయారు. టిక్కెట్లు త్యాగం చేసిన వారికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల్లో తక్కువ సీట్లే ఇచ్చినా సర్దుకుపోయామని.. నామినేటెడ్ పోస్టుల్లో కచ్చితంగా ప్రయార్టీ లభిస్తుందని జనసేన నేతలు ఆశ పడుతున్నారు. తమకు కూడా ప్రాధాన్యత ఉంటుందని బీజేపీ అంచనాలో ఉంది. కూటమి పార్టీలకు నామినేటెడ్ పోస్టుల పంపిణీకి ఫార్ములాను రూపొందించారు. టిడిపి ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో 30 శాతం జనసేన, 10 శాతం బిజెపి కార్యకర్తలకు, బిజెపి ఎమ్మెల్యే ఉన్న స్థానాల్లో టిడిపికి 50 శాతం, బిజెపి, జన సేనలకు 50 శాతం నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని భావిస్తున్నరు. టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట్ల అరవై శాతం టీడీపీకి , ముప్పై శాతం జనసేనకు, పది శాతం బీజేపీకి ఇవ్వాలనుకుంటున్నారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు ఆశించి నిరాశకు లోనైన నాయకులు టీడీపీ, జనసేన పార్టీల్లో చాలా మందే ఉన్నారు. వీరిలో పలువురు నామినేట్ పోస్టుల కోసం పోటీపడుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులతో పాటు వివిధ శాఖల్లో సుమారు 95 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. 2014-19 టిడిపి అధికారంలో ఉన్న సమయంలో బిజెపికి, జనసేనకు ఎలాంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇవ్వలేదు. జనసేన కూడా



ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో ఈ ప్రస్తావన కూడా రాలేదు. ఇప్పుడు కూటమిలో ఎవరికి ఏం కేటాయిస్తారనేది వేచిచూడాల్సి ఉంది. టిడిపిలో నామినేటెడ్ పోస్టులు కోరుతున్న వారిలో ఆశావహులు భారీగానే ఉన్నారు.పార్టీ విజయం కోసం పని చేసిన వారికే మాత్రమే పదవులు ఇస్తారు. త్యాగం చేసిన మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు కూడా నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే టిడిపి కార్యాలయంలో ఆశావహులు దరఖాస్తులు ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీకి ఎవరు ఎలా పనిచేశారన్న అంశం ప్రాతిపదికగా అంతర్గతంగా ర్యాంకులు ఇస్తున్నారు. ఇందుకు అనుగుణంగా పదవుల్లో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఆశావహుల నుంచి వచ్చిన దరఖాస్తులను తొలుత టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్క్రూటినీ చేస్తారని టిడిపి నాయకులు చెబుతున్నారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల పంపకం అంత తేలికగా అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. వివాదం రాకుండా చూసుకోవాలని మూడు పార్టీల నేతలు గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

# ఒక్క రోజే 7 వేల మంది రిటైర్మెంట్...

**నెల్లూరు :** జులై 31 ఒక్క రోజులోనే దాదాపు ఏడు వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. రెండేళ్ల క్రితం ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత ఆర్థిక ప్రయోజనాలను చెల్లించడానికి తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న సమయంలో జగన్ ప్రభుత్వం రెండేళ్ల నిర్బంధ సర్వీస్ పొడిగింపు అమలు చేశారు. ఉద్యోగులు స్వచ్ఛంధ పదవీ విరమణ చేసినా రెండేళ్ల తర్వాతే పదవీ విరమణ ప్రయోజనాలు అందిస్తామని నిబంధన విధించారు. జులై 31 కావడంతో ఒకేసారి భారీగా ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. గత జనవరి నుంచి ఉద్యోగుల పదవీ విరమణ మొదలైనా ఇంత భారీ సంఖ్యలో రిటైర్మెంట్‌లు కావడం ఇదే తొలిసారి.2022లో తీవ్ర ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ఏపీ సర్కారు ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించలేని పరిస్థితుల్లో సర్వీసును రెండేళ్లు పొడిగించింది. 2024 జనవరితో రెండేళ్ళ పొడిగింపు కూడా ముగిసింది. జనవరి 31నుంచి ఉద్యోగుల రిటైర్మెంట్ మొదలైంది. పదవీ విరమణ చేసిన మూడు నెలల నుంచి ఆర్నెల్లలోపు వారికి సెటిల్మెంట్ చేస్తున్నారు.సర్వీస్ పూర్తైన ఉద్యోగుల్లో ఎక్కువ మంది జులైలో పుట్టిన వారు కావడంతో ఒకేసారి 31వ తేదీన రిటైర్ అయ్యారు. నాలుగేళ్ల క్రితం పదవీ విరమణ చేయాల్సిన వారు ఇప్పుడు పదవీ విరమణ చేస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 58 ఏళ్ళ నుంచి 60ఏళ్లకు పొడిగించారు. ఆ తర్వాత జగన్ హయంలో 62ఏళ్లకు పొడిగించారు. ఓ దశలో ఉద్యోగుల పదవీ విరమణ వయసును 63ఏళ్లకు 65ఏళ్లకు పెంచాలని కూడా జగన్ ప్రయత్నించారు. ఉద్యోగుల వ్యతిరేకతతో ఆ ప్రయత్నాలు విరమించుకున్నారు.ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపుకు గత కొన్నేళ్లుగా జాప్యం జరుగుతోంది. నవరత్నాల్లో భాగంగా సంక్షేమ కార్యక్రమాలకు నగదు బదిలీ చేయడానికి వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది.సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రతి నెల ఒకటో తేదీన లబ్దిదారులకు పెన్షన్ల నగదును పంపిణీ చేసేవారు. ఇతర నగదు బదిలీ పథకాలు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వం ఉద్యోగుల జీతాల చెల్లింపుకు తర్వాత స్థానం ఇచ్చింది.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కోవిడ్ ముంచుకు రావడం, దాదాపు రెండేళ్ల పాటు దాని ప్రభావం కొనసాగింది. ఈ క్రమంలో రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర ఒడిదడుకుల్ని ఎదుర్కొన్నా నగదు బదిలీ పథకాలు, నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు మాత్రం కొనసాగాయి. ఈ క్రమంలో జీతాలు, పెన్షన్ల చెల్లింపు గణనీయంగా ఆలస్యమయ్యేది.ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు ఆలస్యం కావడంతో గ్రూప్ సి,డి ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెన్షనర్లు కూడా ఖాతాల్లో ఎప్పుడు జమ అవుతాయోనని పడిగాపులు పడాల్సి వచ్చేది.

## అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానం

-మొదటిపేజీ తరువాయి

కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ బృందాలు అధ్యయనం చేయనున్నాయి. ట్రాక్ అండ్ ట్రేస్, డీఅడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాల పైనా దృష్టి సారించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి బృందాలు నివేదిక ఇవ్వనున్నాయి. ఈ నెల 12 లోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశించింది.

ట్రాక్ అండ్ ట్రేస్, డీ-ఎడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాలపైనా అధికారులు దృష్టి సారించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి నాలుగు బృందాల అధికారులు నివేదికను సమర్పించనున్నారు. ఈ నెల 12వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి కొత్త ఎక్సైజ్ విధానాన్ని సిద్ధం చేసేలా ఏపీ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. అక్టోబర్ నెల నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీని ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**అమరావతికి ఐఐటీ నిపుణులు..**


మరోవైపు.. అమరావతిలో మధ్యలోనే నిలిచిపోయిన నిర్మాణాలను తిరిగి మొదలుపెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. అందులో భాగంగానే రాష్ట్రానికి ఐఐటీ నిపుణులు రానున్నారు. ఈరోజు అమరావతికి ఐఐటీ నిపుణులు వెళ్లనున్నారు. గతంలో మధ్యలోనే నిలిచిపోయిన నిర్మాణాల సామర్థ్యతను ఇంజనీర్లు అధ్యయనం చేయనున్నారు. ఐఐటీ మద్రాస్, ఐఐటీ హైదరాబాద్ ఇంజినీర్ల బృందాలు అమరావతిలో పర్యటించనున్నారు. ఫౌండేషన్ దశలో నిలిచిపోయిన సెక్రటేరియట్, శాఖాధిపతుల టవర్లు, హైకోర్టు కట్టడాలను ఐఐటీ చెన్నై నిపుణులు పరిశీలించనున్నారు. మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఉద్యోగుల క్వార్టర్లు, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు క్వార్టర్లను ఐఐటి హైదరాబాద్ నిపుణులు పరిశీలించనున్నారు.

## రైతులకు 9 గంటల విద్యుత్

-మొదటిపేజీ తరువాయి

ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సీఎం విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, యూనిట్ విద్యుత్ తయారీకి అవుతున్న వ్యయం, లోటును భర్తీ చేసేందుకు ఇతర గ్రిడ్ల నుండి కొనుగోలు చేస్తున్నవిద్యుత్ కు అవుతున్న వ్యయం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదే విధంగా థర్మల్, జల విద్యుత్, సోలార్, విండ్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, త్వరలో అందుబాటులోకి రానున్న విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితులపైనా సమీక్షించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విధానంపై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులను సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎం కార్యదర్శి ఏ.వీ రాజమౌళి, ఏపీ జెన్.కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జెఎండీకీర్తి, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, కెపిఎంజి ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య స్ఫురణకు వస్తూనే ఉంటారు...



**అమరావతి :** భారత జాతీయ జెండా రూపకర్త, తెలుగు జాతి ముద్దుబిడ్డ పింగళి వెంకయ్య జయంతి నేడు. ఈ సందర్భంగా ఆ మహినీయుడిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్మరించుకున్నారు. పింగళి వెంకయ్య అందించిన స్ఫూర్తిని జాతి మరువదన్నారు. ఈ రోజు పింగళి వెంకయ్య జయంతి అని... ఆ మహనీయునికి మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో మన దేశానికి ఒక కేతనం ఉండాలనే తపనతో వెంకయ్య మువ్వన్నెలతో పతాకాన్ని తీర్చిదిద్దారన్నారు. ఆ జెండా నాడు, నేడు, ఎన్నడూ మన కీర్తి కేతనంగా ఎగురుతూనే ఉంటుందన్నారు. ఆ జెండాకు సెల్యూట్ చేసిన ప్రతిసారి పింగళి వెంకయ్య స్ఫురణకు వస్తూనే ఉంటారని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కాగా... జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 1876, ఆగస్టు 2న కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రులో జన్మించారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎన్నో జాతీయ పతాకాలు వినియోగించారు. కానీ, పింగళి వెంకయ్య రూపొందించిన పతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తించారు. 1921 మార్చి 31 ఏప్రిల్ 1 వరకు విజయవాడలో మహాత్మాగాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఈ జాతీయ పతాకాన్ని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఆ తర్వాత ఈ పతకానికి కొద్దిగా మార్పులు చేర్పులు చేశారు. గాంధీజీ సూచన మేరకు దానిపై 'రాట్నం' గుర్తు చేర్చారు. అయితే స్వాతంత్ర్యానంతరం పండింట్ జవహర్ లార్ నెహ్రూ ఇచ్చిన సూచనల మేరకు రాట్నం స్థానంలో అశోకచక్రాన్ని చేర్చారు. స్వాత్రంత్య దినోత్సవం, గణతంత్రదినోత్సవం నాడు దేశవ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతుంది.

## తక్షణమే రైతులకు బిందు సేద్యం అందించండి...

-మొదటిపేజీ తరువాయి



తీసుకెళ్లిందని విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా అందించే బిందు సేద్యం ఫండ్ కూడా జగన్ ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదన్నారు. రైతుల పట్ల వైసీపీ ప్రభుత్వం తీవ్ర కక్ష పూరిత ధోరణి అవలంభించిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు, రైతు శ్రేయస్సు కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

మరోవైపు ఈరోజు సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశం జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మధ్యాహ్నం 3:30 గంటలకు సమావేశం ప్రారంభంకానుంది. ఎన్డీఏ కూటమి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం ఇది. అథారిటీ చైర్మన్‌గా ఉన్న సీఎం, వైస్ చైర్మన్ గా మున్సిపల్ శాఖ మంత్రి, సభ్యులుగా ఆర్థిక శాఖ మంత్రితో కలిపి మొత్తం 11 మంది సభ్యులు ఉన్నారు. ఈ సమావేశంలో అమరావతి నిర్మాణంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. అలాగే సచివాలయంలో మహిళా శిశుసంక్షేమ శాఖ, విద్యుత్ శాఖ, ఎక్సైజ్ శాఖ, సివిల్ సప్లై శాఖలపై ముఖ్యమంత్రి ఈరోజు సమీక్ష చేయనున్నారు. సంబంధిత శాఖ మంత్రులు గమ్మిడి సంధ్యారాణి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఆయా సమీక్షలకు హాజరుకానున్నారు.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో అలుగు పంగోలిన్ లభ్యం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రపంచం లో అంతరించి పోతున్న జీవులతో ఒకటైన అరుదైన జంతువు అలుగు పంగోలిన్ వచ్చింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు తెలియచేసారు. కళాశాల లేడీస్ హాస్టల్ ఆవరణలో సంచరిస్తున్న ఈ అరుదైన జంతువు ను సిబ్బంది గుర్తించి అటవీ శాఖాధికారుల దృష్టికి తీసుకు రావడం జరిగింది అని వారు తెలియ చేశారు. డిఎఫ్ఓ ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది కళాశాల కు చేరుకుని జంతువును పరిశీలించిన అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్యలు అలుగు పంగోలిన్ ను సిబ్బందికి అప్పగించారు. ఇంతటి అరుదైన జీవి కళాశాల ఆవరణలోకి రావడం చాలా ఆనందంగా ఉందని ప్రపంచంలో అంతరించి పోతున్న ఇటువంటి జంతువును క్షేమంగా కాపాడి అధికారులకు సమాచారం అందించి అప్పగించిన సిబ్బందిని కళాశాల అధినేత మాజీ మంత్రి డాక్టర్ ఆడిమూలపు సురేష్, డీఎఫ్‌వోలు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్, విఆర్ఓ సస్పెండ్

### ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 2)

జాయింట్ కలెక్టర్‌కు వచ్చిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా కనిగిరి ఆర్‌డిఓతో విచారణ చేయించి వాస్తవమని తేలడంతో సిఎస్‌పురం తహశీల్దార్ ఎస్‌కె నాగుల్ మీరా, విఆర్‌ఓ డి శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే సిఎస్ పురం మండలం రెడ్డిగారికొత్తపల్లి గ్రామానికి చెందిన చావా చంద్రశేఖర్ మండల పర్యటనలో భాగంగా ఈ నెల 2వ తేదీన సిఎస్‌పురంకు వెళ్ళిన జాయింట్ కలెక్టర్ కు చంద్రశేఖర్ ముసునూరు గ్రామంలోని సర్వే నెం 219 లోని తమ భూములను సిఎస్‌పురం తహశీల్దార్, అతని సిబ్బంది అక్రమంగా మ్యుటేషన్ చేయడం పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు కనిగిరి ఆర్‌డిఓ విచారించారు. ఈ విచారణలో సిఎస్‌పురం మండలం ముసునూరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం 219లోని య1.48 సెంట్ల మేరకు భూమిని ఖతా నెం.233 నుండి తొలగించి నిబంధనలకు విరుద్ధంగా కాకు నాగేశ్వరరావు పేరున ఖాతా నెం. 236, 90024కు అక్రమంగా మ్యుటేషన్ చేసి ఉన్నారని నివేదిక సమర్పించారు. నివేదిక పై జిల్లా కలెక్టర్ శుక్రవారం చర్యలు చేపట్టారు. అక్రమంగా మ్యుటేషన్ చేసిన తహశీల్దార్, విఆర్‌ఓలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## రైతులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందాలి

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుతో పాటు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలి

సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యతనివ్వాలి

విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 2)

రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ అధికారులను ఆదేశిం చారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మెరుగు పరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సీఎం విద్యుత్ శాఖపై శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, (తరువాయి 4లో...)

## ఈ సారైనా చర్యలు కఠినంగా ఉంటాయా?




పాత కలెక్టర్ దినేష్ కుమార్ అప్పటి ఏపీఓ ఫీల్డ్ అసిస్టెంట్‌లను కెల్లంపల్లి ఎన్ఆర్ఈజీఎస్ అవినీతిపై సస్పెండ్ చేశారు

మరో సారి అవినీతికి పాల్పడిన అధికారుల పైన చర్యలుంటాయా....?

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు2)

మద్రిపూడి మండలంలోని కెల్లంపల్లి గ్రామ పంచాయతీ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో ఏళ్ళ తరబడి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. గతంలో పనిచేసిన ఏపీవో ఫీల్డ్ అసిస్టెంట్‌లను భారీ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని పాత జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కి ఫిర్యాదు చేయడంతో ఉపాధి హామీ పథకం అధికారుల ద్వారా విచారణ జరిపి అప్పటి ఏపిఓ ఫీల్డ్ అసిస్టెంట్‌లను కలెక్టర్ సస్పెండ్ చేశారు. అయినా ఈ గ్రామ పంచాయతీలో మార్పు రాలేదని చెప్పడానికి మరోసారి అవినీతి బాగోతం బయటపడింది. పాత ఏపీఓ ప్రజెంట్ ఏపీవో ఇప్పుడున్న ఫీల్డ్ అసిస్టెంట్ రూ.80 లక్షలకు పైగా అవినీతికి పాల్పడ్డారని ఇటీవల కాలంలో నూతన జిల్లా కలెక్టర్‌కి గ్రామస్తులు కొందరు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిగణంలోకి తీసుకొని కలెక్టర్ విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు అయ్యాక కౌంటింగ్ మధ్యలో పనులు చేయకుండానే అప్పటి అధికార పార్టీ నాయకులు ఇద్దరు చెబితే రూ.8లక్షలకు పైగా కెల్లంపల్లి ఊర చెరువు, దళితుల కుంట పనుల పేరుతో బిల్లులు మార్చినట్లు ఆధారాలు ఉన్నాయని ఫిర్యాదుదారుడు జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. వచ్చే వారంలో మార్కాపురం ఏపీడి ద్వారా విచారణ జరుగుతుందన్న ప్రచారం గ్రామంలో ఊపొందుకుంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన విచారణకు వచ్చిన అధికారులు తాయిలాలకు అలవాటు పడి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవంటూ ఈసారి జరగబోయే విచారణలో గ్రామంలో ప్రజా వేదిక ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో విచారణ జరిపితేనే న్యాయం జరుగుతుంది. లేకపోతే పాతపాటే పాడాల్సి వస్తుందని ఫిర్యాదారులు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు.

## బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 2)

జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా నిర్మూలించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన పై ఆగస్టు 1 నుంచి 31వ తేదీవరకు జిల్లాలో నిర్వహించే ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా చేయడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి ప్రకాశం జిల్లాను బాల కార్మికుల రహితగా చేయాలన్నారు. జిల్లాలో ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో బాల కార్మికుల నిర్ములనకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి వారిని పాఠశాలలో చేర్పించాలని సంబంధించిన అధికారులను ఆదేశిం చారు. డ్రైవ్ నిర్వహించి బాల కార్మికుల ను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెల్లుతున్నారా లేదా అని మళ్ళీ ఒక్కసారి సంబందిత అధికారులు పరిశీలించాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలో ఉండాలని పనిలో కాదన్నారు. బాలలను పనిలోకి పంపించడం నేరమవుతుందని, బాలలను బడికి పంపించాలని వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వాలు పిల్లల చదువు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. (తరువాయి 4లో...)

## మున్సిపాలిటీల్లో అన్నిటికి సమ ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 2)

మున్సిపాలిటీలలో తాగు నీరు, పారిశుధ్యంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా సమ ప్రాధాన్యం ఇచ్చి దృష్టి పెట్టాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగరపంచాయతీల అధికారులతో ప్రకాశం భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానికంగా ఉన్న నీటి వనరులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యము, డ్రైనేజీ నిర్వహణ, సి.సి.రోడ్ల నిర్మాణాలు, విద్యుద్దీకరణ, నగర సుందరీకరణ, ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులు, భవిష్యత్తు ప్రణాళికలు, అందుబాటులో ఉన్న నిధులు, తదితర అంశాలపై మున్సిపాలిటీల వారీగా ఆమె ఆరాతీశారు. సంబంధిత వివరాలను అధికారులు పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తడిచెత్త - పొడి చెత్త వేరుచేయడం, డంపింగ్ యార్డు నిర్వహిస్తున్న తీరును ఆమె తెలుసుకున్నారు. వర్షాకాలంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యానికి దోమల నివారణకు ఫాగింగ్ వంటి చర్యలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. అనుమతులు లేని రియల్ ఎస్టేట్ వెంచర్ల పైనా, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైసెఛైర్మన్ విశ్వేశ్వరరావు, ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ జస్వంతరావు, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ. ఎస్.కె.మహమ్మద్ జానీ, ఇతర మున్సిపాలిటీల కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి స్వామి సమక్షంలో సింగరాయకొండ ఉపసర్పంచ్ కరీమూన్ టీడీపీలో చేరిక

### పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి డోలా



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 20)

సింగరాయకొండ మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కరీ మూన్, వారి కుటుంబ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి సింగరాయకొండ మాజీ సర్పంచ్, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు ఎస్ కె సందాని భాషా ఆధ్వర్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కరీమూన్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు (తరువాయి 4లో...)



# రైతులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందాలి






ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, యూనిట్ విద్యుత్ తయారీకి అవుతున్న వ్యయం, లోటును భర్తీ చేసేందుకు ఇతర గ్రిడ్ల నుండి కొనుగోలు చేస్తున్నవిద్యుత్ కు అవుతున్న వ్యయం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదే విధంగా థర్మల్, జల విద్యుత్, సోలార్, విండ్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, త్వరలో అందుబాటులోకి రానున్న విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితులపైనా సమీక్షించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విధానంపై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులను సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎం కార్యదర్శి ఏ.వీ రాజమౌళి, ఏపీ జెన్.కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జెఎండీకీర్తి, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, కెపిఎంజి ప్రతినిధి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి స్వామి సమక్షంలో సింగరాయకొండ ఉపసర్పంచ్ కరీమూన్ టీడీపీలో చేరిక

ఆ పార్టీ నాయకత్వం వైసీపీ పార్టీ ఉప సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఏ ఒక్క సభ, సమావేశాలకు పిలవకుండా ఏకపక్ష ధోరణిగా వ్యవహరించడమే కాకుండా తాము చేసిన కాంట్రాక్టు వర్క్‌లకు సంబంధించిన నిధులు రావాల్సి ఉండగా అందుకు అడ్డు తగిలడం చాలా దారుణమన్నారు. సమర్థవంతంగా వైసిపి పార్టీకి మా కుటుంబ సేవలు ఎంతో ఉపయోగపడ్డాయి కానీ కనీసం ఉపసర్పంచ్‌గా ఉన్నప్పుడు మమ్మల్ని గుర్తించకుండా నాయకులు ఏకపక్షంగా వ్యవహరించడంతోనే తాము విసుగు చెందిన పార్టీ మారడం జరిగిందన్నారు.

# బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించాలి





ఎక్కడైనా పనిలో ఉంటే ఆ బాలలను బడిలో చేర్పించాలన్నారు. ఎవ్వరైనా పిల్లలను పనిలో పెట్టుకుంటే అలాంటి యజమాన్యం పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆగస్టు 1 నుండి ఆగస్టు 31 వరకు జిల్లాలోను మరియు మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఐసిడిఎస్, పోలీస్, మెడికల్ తదితర శాఖల అధికారులు, సమన్వయం చేసుకొని మండల స్థాయిలో కూడా బాల కార్మిక నిర్మూలనపై క్షేత్రస్థాయిలో పర్యటించి, బాల కార్మికులను, బడి మానివేసిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడంతో పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ శ్రీమతి గాయత్రి దేవి, ఐసిడిఎస్ పిడి మాధురి, జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, పిల్ల సంరక్షణ అధికారి దినేష్ కుమార్, సిడబ్ల్యూసి చైర్పర్సన్ రామాంజనేయులు, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్ సునీల్ కుమార్, పోలీసు శాఖ అధికారులు, కార్మిక శాఖ సహాయ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాల కార్మికుల నిర్మూలనపై జిల్లాలో ఆగష్టు 1వ తేదీ నుంచి నెల రోజుల పాటు చేపట్టనున్న ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు.

# ఈ అభివృద్ధి అంతం కాదు..ఆరంభం..!

## నెల్లూరు జిల్లాలో పుట్టి దేశ విదేశాల్లో ఉన్న ఆర్థికంగా స్థిరపడిన ఎన్ఆర్ఐలు మీ జన్మభూమి ఋణం తీర్చుకోండి

## శంకుస్థాపన చేసిన పనుల ప్రారంభోత్సవానికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానిస్తాం







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో షుమారు 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, కల్వర్టు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఆరవ శాంతి, తెలుగుదేశం పార్టీ 24వ డివిజన్ ఇంచార్జీ ఆరవ శ్రీనివాసులు పాల్గొని శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ కూకటిపల్లి హౌసింగ్ బోర్డు తరువాత అతిపెద్ద కాలనీ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ. ఈ కాలనీ లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామన్నారు. నెల్లూరు జిల్లాలో పుట్టి దేశ విదేశాల్లో ఉన్న ఆర్థికంగా స్థిరపడిన ఎన్ఆర్ఐలు మీ ప్రాంతాల జన్మభూమి ఋణం తీర్చుకోండని స్థానిక శాసన సభ్యుడిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో శంకుస్థాపన చేసిన పనుల ప్రారంభోత్సవానికి పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానిస్తామన్నారు. ఈ డివిజన్‌ను ఎన్నికల ముందు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దత్తత తీసుకున్నారు. వారి ద్వారా ఈ డివిజన్ కు మరిన్ని నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, కుళ్లూరు రాఘవేంద్ర రావు, హృదయ్ కుమార్, వేల్పుల అజయ్, సలీం, ఆవుల వెంకటేశ్వర్లు, చెవిరెడ్డి అశోక్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజా, ఉయ్యాల జగన్,ఉడతా మల్లికార్జున, పులి హరికృష్ణ యాదవ్, భీమతాటి సుధాకర్, కలికి శేషారెడ్డి, కాపా భాస్కర్ నాయుడు, శేషు, రాము, సుబ్రహ్మణ్యం, భాస్కర్, ప్రకాష్, సాయి ప్రసాద్, మస్తానయ్య, శ్రీకొలను సుధీర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, విజయ్ సేనారెడ్డి, వెంకట శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాపూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన టి విజయకృష్ణ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2) నెల్లూరు రాపూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా టి విజయకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను రక్షించడమే పరామవధి అని, ఏమైనా సమస్యలు నేరుగా తనను వచ్చి కలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


# రెండో రోజు తల్లిపాల వారోత్సవాలు





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 2)** మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని గన్నవరం గ్రామ పరిధిలోని అంగనవాడీ సెంటర్‌లో 2వరోజు తల్లిపాల వారోత్రవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి కాన్పుతో ఉన్న గర్భిణులను ఎన్నుకొని వారికి సీమంతపు వేడుకను ఘనంగా నిర్వహించి ప్రత్యేక పద్ధతిలో తల్లిపాల పాముఖ్యతను మాచర్ల ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారిని సరళా వివరించారు. తల్లిపాలు వలన కలిగే ప్రయోజనాల గురించి సూపర్ వైజర్ జ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు. కౌన్సిలర్ సోషల్ వర్కర్ శైలఖా, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగనవాడి టీచర్స్ కె సుజాత, జి మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన సింగరాయకొండ సిఐ




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 2)** సాధారణ బదిలీలలో భాగంగా సింగరాయకొండ సర్కిల్ సిఐగా సిహెచ్ హాజరత్తయ్య బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్‌లో రిపోర్ట్ చేస్తుకున్న తదుపరి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి

## ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి డిమాండ్




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)** విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లవరపు అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నెంబర్ 77 వలన రాష్ట్రంలో ఉన్న పీజీ విద్యార్థుల పట్ల గుదిబండగా మారింది ఈ జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఈ హామీని ఈ 2024 - 25 విద్యా సంవత్సరం నుండే అందించాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని, ప్రభుత్వ నిబంధన వ్యతిరేకంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ పుస్తకాల దందాన్ని విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడం అలాంటి విద్యాశాఖ అధికారుల సస్పెండ్ చేయాలని, రూస కేంద్ర నిధులతో ప్రతి నియోజకవర్గంలో మోడల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలల్లో మౌలిక సదుపాయాల కల్పించి పక్క భవనాలు ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఉండే యూనివర్శిటీ లలో రాజకీయాలకు తావు లేకుండా అత్యాధునిక సాంకేతిక విద్యను అందించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి టెక్నాలజీ పరంగా, పారిశ్రామిక పరంగా ముందుకు తీసుకుపోవడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం విద్యార్థుల పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. అదే విధంగా జిల్లా కార్యదర్శి మహంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలలో పరిస్థితి మరి దయనియంగా మారిందని, అలాంటి వసతి గృహాలల్లో బిక్కు బుక్కుమంటూ ఉన్నారు అని వెంటనే ప్రభుత్వ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తేజ, సోషల్ మీడియా కన్వీనర్ వినయ్, రాష్ట్ర నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆర్థికాభివృద్ధికి ఆపరేషన్ గ్రీన్స్ పథకం అమలుపై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2) దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరగా పాడై పోయే 22 పంటలకు రైతుల ఆర్థిక స్థోమతు పెంపుకు, ఉత్పత్తుల నష్టాలు తగ్గింపుకు కేంద్రం అమలు చేయుచున్న ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద గత 5 సంవత్సరాలలో లబ్ధిపొందిన రైతులు, టమాటో, ఉల్లి, వుర్లగడ్డ, తదితర 22 త్వరగా పాడై పోయే పంటల రేట్లపై ప్రభావం, ధరల నియంత్రణకు చర్యల, ఖర్చుచేసిన నిధుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కేంద్ర ఆహార తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి, శ్రీ రావ్ నీత్ సింగ్ సమాధానమిచ్చారు. టమాటో, ఉల్లి, వుర్లగడ్డ, తదితర 22 త్వరగా పాడై పోయే పంటలకు సంబంధించి రైతుల ఆర్థిక స్థోమతు పెంపుకు, ఉత్పత్తుల నష్టాలు తగ్గింపుకు పియం కిసాన్ సంపద యోజన కార్యక్రమం కింద ఆపరేషన్ గ్రీన్స్ పథకాన్ని 2018-19 నుండి కేంద్రం 2 భాగాలుగా అమలు చేయుచున్నదని, దీర్ఘకాలిక భాగం క్రింద అర్హతగల పంటలకు అమలు చేయుచున్న 52 ప్రాజెక్టుల క్రింద దేశం మొత్తంలో 3,38,074 మంది రైతులు లాభపడగలరని, ఆంధ్రప్రదేశ్‌లో 77,140 మంది లాభపడగలరని మరియు స్వల్పకాలిక భాగం క్రింద రూ. 119 కోట్లు సబ్సిడీ మంజూరుచేయగా దేశంలో 31,364 మంది రైతులు వారి ఉత్పత్తుల నిల్వ, రవాణాలకు లాభపడగలరని తెలిపారు. ఈ పథకంలో దీర్ఘకాలిక భాగం క్రింద టమాటో, ఉల్లి, వుర్లగడ్డ నుండి త్వరగా పాడై పోయే 22 పంటలకు కూడా విస్తరించబడిందని, దీంతో ఆహార తయారీ, మౌలిక సదుపాయాలు సృష్టించడంతోపాటు, దొంగ నిల్వలు అరికట్టబడునని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచుటకు "ధరల స్థిరీకరణ నిధి పథకాన్ని" 2014-15 నుండి ప్రభుత్వం రూ.27,489 కోట్లతో అమలు చేయుచున్నదని తెలిపారు. ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3 మామిడి ప్రాజెక్టులు, 1 టమాటో ప్రాజెక్టు, 12 రొయ్యలు ప్రాజెక్టులు మొత్తం 16 ప్రాజెక్టులు అమలగుచుండగా, దేశంలో మొత్తంలో పలు పంటలకు 36 ప్రాజెక్టులు అమలగుచున్నాయని తెలిపారు. ఉల్లి ధరలలో అస్థిరత ఏర్పడినపుడు, ఈ పథకం కింద రైతుల వద్ద పెద్ద ఉల్లి కొని నిల్వచేసి, మార్కెటుకు సరుకు రాని నెలలలో ప్రజలకు సరఫరా చేయబడునని కేంద్ర మంత్రి తెలిపారు.

# అమృతం లాంటివి తల్లిపాలు పట్టించడం మరువవద్దు

## తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న అంగన్‌వాడీ టీచర్






**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు 2)** బిడ్డకు తల్లి జన్మనిచ్చిన వెంటనే తన ముర్రుపాలను బిడ్డకు పట్టడం మరచిపోవద్దని అవి అమృతం లాగా రోగ నిరోధక శక్తిని కలిగిస్తాయని అంగన్వాడి టీచర్ తల్లులకు వివరించారు. శుక్రవారం మద్రిపూడిలోనే ఓసి అంగన్వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు తల్లులకు అందించే పౌష్టికాహారమును వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని చేస్తున్న ఈ పథకంను అందరూ వినియోగించుకోవాలన్నారు. అనంతరం తల్లులతో తల్లిపాల వారోత్సవం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బాలింతలు గర్భిణిలు, బాల, బాలికలు ఉన్నారు.

# చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి

**వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి.**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ**



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)

మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని, పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు తాగు,సాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ త్రిపురాంతకం మండలం కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఊహించన విధంగా కూటమికి 164 సీట్లతో నూతన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజలు చాలా ఆశలు పెట్టుకొని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేశారన్నారు. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఆమోదించింది ప్రజలు ఓట్లు వేశారన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టింది. ఈ సందర్భంగా మన రాష్ట్ర అభివృద్ధికి మంచి అవకాశం వచ్చింది. కేంద్ర ప్రభుత్వం సహాకరిస్తుందని ఊహిస్తున్న నేపథ్యంలో 23వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలన చేస్తే మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ పని మాత్రం గడప దాటడం లేదు అన్న సామెతగా రుజువైందని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతం ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి 15 వేలు కోట్ల నిధులను వరల్డ్ బ్యాంక్ దగ్గర కేంద్ర ప్రభుత్వం హామి ఉండి అప్పు ఇప్పిస్తాము. 30 సంవత్సరాలు పాటు నిదానంగా అప్పు తీర్చుకోమని చెప్పారని అన్నారు. వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాను చేర్చడం ఆనందదాయకమైన విషయమని తెలిపారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చాలి, జిల్లాను అభివృద్ధి చేయాలని అనేక పోరాటాలు అనేక కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిన్న బడ్జెట్ సందర్భంలో ప్రకాశం జిల్లాలో కూడా అందులో చేర్చటం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఏ రకమైన నిధులు ఇస్తున్నారనేది స్పష్టత ఇవ్వలేదని ఆయన అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల వరద ముంచేత్తుతుందని ప్రచారం చేయడమే తప్పా నిధులు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఏమి సాధించారు ఏమి నిధులు వచ్చాయని ఈ సందర్భంగా తెలపమన్నారు. నేను అధికారంలోకి వస్తే అప్పులు తీసుకురావడం కాదు సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడుపుతానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక హెూదా అడగరు, ప్రత్యేక ప్యాకేజీ అడగరు మరి ఎక్కడి నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాడని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఇంకా ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే గత ప్రభుత్వానికి ఏ రకమైన పరిస్థితి వచ్చిందో అదే పరిస్థితి మీకు వస్తుందని అన్నారు. ఈ రాష్ట్రం లోటు బడ్జెట్‌ను పూడ్చుకోవడానికి కావలసిన నిధులు కోసం అఖిలపక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం దగ్గర పోరాటం చేసి సాధించుకోవాలి తప్పా ఏదో చప్పట్లు కొట్టడం ద్వారా గాని, అభినందనలు తెలియజేయడం ద్వారా గాని నిధులు సాధించు కోవడం సాధ్యం కాదని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపాచారి, సీపీఐ నాయకులు పూర్ణకంటి తిరుమలయ్య, నక్కా తిరుపతయ్య, నూర్జహాన్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 2)

పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. పొదిలి నిర్మలా కాన్వెంట్ వెనక ఉన్న చైతన్య కళా స్రవంతిలో (ఆధ్యాత్మిక,సంగీత సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ)ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య 148వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని పూలదండతో పింగళి వెంకయ్య చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. భారతదేశ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య చేసిన సేవలు మర్చిపోలేనిది అమోఘం అంటూ ఆయన ఆశయ సాధనలు కొనసాగిస్తూనే ఉండాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు.

## దాతకు సత్కారం



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 2)

వెలిగండ్ల మండలం గోకులం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ బొమ్మిశెట్టి బాలాజీ నేడు తిథి భోజనం ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులకు సన్న బియ్యంకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బాలాజీని మండల విద్యాశాఖ అధికారి దేవి రెడ్డి రామిరెడ్డి, హెచ్ఎం ఎలిశమ్మ, పావని రవికుమార్, నరసింహారావు, హరికృష్ణ ఈ సందర్భంగా సత్కరించారు.

## పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 2)

పొదిలి నగర పంచాయితీ పరిధిలో అస్తవ్యస్తంగా వున్న డ్రైనేజి కాలువలపై మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి స్పందించి ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ అన్నారు. ఈ రోజు ఓబుళశెట్టి వారి వీధి, తహసీల్దార్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో మురుగు పేరుకు పోవడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలలో భాగంగా కాలువలకు ఉన్న అడ్డంకులను తొలగిస్తూ మురుగు నీటిని క్రింది ప్రాంతాలకు తరలిస్తున్నారు. పొదిలి మున్సిపల్ పరిధిలోని అన్ని కాలువలను ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు. సదరు కార్యక్రమాలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్‌రావు, మున్సిపల్ సిబ్బంది కళ్యాణ్, ఖాసీం, కార్మికులు పాల్గొన్నారు.

## బహిరంగ మద్యపానానికి పాల్పడితే కఠిన చర్యలు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 2)

గిద్దలూరు పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గిద్దలూరు అర్బన్ సీఐ పలు హెూటళ్లపై మెరుపు దాడులు నిర్వహించారు. బహిరంగ మద్యపాననకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెూటల్ యజమానులకు గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య తెలిపారు.



## కరణంను కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)



వైద్య పరీక్షలు అనంతరం ఒంగోలు వచ్చిన చీరాల వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబును శుక్రవారం ఉదయం ఒంగోలులోని ఆయన నివాసంలో చీరాల వర్కింగ్ జర్నలిస్టులు కలిసి పరామర్శించారు. అనంతరం చీరాలలోని ప్రజా సమస్యలు గురించి, జర్నలిస్టుల సమస్యలపై సీనియర్ రాజకీయ నాయకులు కరణం బలరామకృష్ణమూర్తిని కలిసి చర్చించారు. సమస్యల పరిష్కారం విషయంలో అందరం కలిసి సమన్వయంతో కృషి చేద్దామని వారు తెలిపారు. బలరాం, వెంకటేష్‌లను కలిసిన వారిలో విశాలాంధ్ర దిన పత్రిక ప్రతినిధులు గుమ్మడి సూర్య ప్రకాష్, గుడిమోటి అశోక్ కుమార్, మీడియా కో ఆర్డినేటర్ మినిస్టర్స్, సెక్రెటరీస్ పేషీ ఎన్ నాగార్జున, ప్రజా ప్రతిభ ప్రతినిధి దాసరి మణికంఠ, క్యాపిటల్ వాయిస్ దిన పత్రిక ప్రతినిధి కోటేశ్వరరావు, దిక్సూచి టైమ్స్ దగ్గుబాటి రాంబాబు, 6టీవీ బత్తుల దుర్గా ప్రసాద్, మన తెలుగు టీవీ సాంబశివరావు, తదితరులు ఉన్నారు.

### త్వరలో చీరాలలో వర్కింగ్ జర్నలిస్ట్స్ సమావేశం

వర్కింగ్ జర్నలిస్ట్స్ సమస్యలపై శుక్రవారం జరిగిన సమావేశంలో బాపట్ల, ప్రకాశం జిల్లాల ఉమ్మడి జర్నలిస్టుల సదస్సు చీరాలలో నిర్వహించాలని జరిగిన నిర్ణయం మేరకు అందుకుగాను సన్నాహక సమావేశం త్వరలో రెండు జిల్లాల ప్రతినిధులతో ఒంగోలులో జరుగుతుందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రతినిధి నాగార్జున తెలిపారు. గతంలో చీరాల 1వ పట్టణ సిఐగా విధులు నిర్వహించి ఇతర జిల్లాకు బదిలీపై వెళ్తూ జర్నలిస్టుల సంక్షేమం కోసం విరాళంగా ఇచ్చిన 30 వేల రూపాయలు విషయం, గత 20 సంవత్సరాలలో చీరాల నియోజకవర్గంలో జర్నలిస్టు కోటాలో ఇండ్ల స్థలాలు పొందిన లబ్ధిదారుల జాబితాను రెవెన్యూ అధికారుల నుంచి సేకరించాలని, జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు స్కూలు కళాశాలలో రాయితీ విషయమై బాపట్ల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని, చీరాల నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలం మంజూరుకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వాలని శుక్రవారం జరిగిన సమావేశంలో తీర్మానించుకున్నట్లు నాగార్జున మీడియాకు తెలిపారు.

## కళ్ళు మూసుకుంటాం కట్టుకోండి గిద్దలూరు నగర పంచాయతీ అధికారుల తీరు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 2)

నగర పంచాయతీలో ప్రధాన రోడ్లలో నిర్మిస్తున్న భారీ కట్టడాలకు అనుమతులు ఒక రకంగా నిర్మాణాలు మరొక రకంగా నిర్మిస్తున్నా అధికారులు మామూళ్ల మత్తులో కళ్ళు మూసుకోవడం వల్ల నిర్మాణదారులు ఇస్తారు. కన్స్ట్రక్షన్లను నిర్మిస్తున్నారు. దీంతో ప్రధాన వీధులలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతూ ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు అక్రమ కట్టడాలు అనధికారిక కట్టడాలపై దృష్టి సారించి టౌన్ ప్లానింగ్ నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





## అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వర్తించకపోతే కఠిన చర్యలు

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 2)

అంగన్‌వాడీ కేంద్రాలల్లో చిన్నపిల్లలకు నాణ్యమైన విద్య పౌష్టికాహారముతో కూడిన భోజనం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణములోని ఒకటో వార్డు రాజీవ్ నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇటీవల అంగన్వాడీ కేంద్రంలో నాశీరకం కోడుగుడ్లు ఇస్తున్నారన్నా ఆరోపణలపై మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ స్పందించి అంగన్వాడీ కేంద్రన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు ఇస్తున్న కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేసిన ఆహార పదార్థాలను పరిశీలించ్చారు. అనంతరం భోజన నమోదు టైం టేబుల్ భోజనం మెనూ ఫుడ్ స్టాకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు నాణ్యతను స్వయంగా పరిశీలించి, ప్రీ స్కూల్ పిల్లలు హాజరు పట్టిక గర్భిణీలు బాలింతలు హాజరు నమోదు అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలు ఎత్తులు బరువులను ఆయన స్వయంగా పరిశీలించి అవకతవకలు జరిగితే సహించేది లేదని కఠినంగా అంగన్వాడి టీచర్‌కు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన పప్పులు నూనె గుడ్లు, ఖర్జూరాలు బాలామృతం తదితర ఆహార పదార్థాలు సక్రమంగా అందించక పోతే సహించేది లేదన్నారు. అంగన్వాడి కేంద్రంలో టీచర్ సమయపాలన పాటిస్తూ చిన్నపిల్లల పట్ల ప్రేమాను రాగాలతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించకపోతే ప్రభుత్వ ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్లి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## పేకాట రాయుళ్ల అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 2)

ఉప్పలపాడు పొలాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఎస్ఐ జి. కోటయ్య తన సిబ్బంది సాయంతో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.44,250 నగదును సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. పొదిలి మండలం పరిధిలో పేకాట, కోడిపందాలకు సంబంధించిన సమాచారాన్ని ఎవరైనా ఇచ్చినట్లయితే సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో బయటికి రానికుండా గోప్యతగా ఉంచుతామని ఎస్ఐ కోటయ్య తెలిపారు. పేకాట, కోడి పందాలు ఆడిన వారి పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కోటయ్య హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐతో పాటు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గొంటు పెద్దయోగిరెడ్డి గుండెపోటుతో మృతి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 2)

మండల కేంద్రమైన మర్రిపూడి మాజీ సర్పంచ్ గుంటు పెద్దయోగి రెడ్డి గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారని ఆయన కుమారుడు గొంటు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. యోగి రెడ్డి 1987వ సంవత్సంలో సర్పంచ్‌గా గెలుపొందారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించి అప్పటివరకు సమితిలుగా ఉన్న వ్యవస్థను 1987లో మండలాలుగా విభజించి మొట్టమొదటిసారిగా మండల పరిషత్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మొలల రామాంజనేయరెడ్డి మండల పరిషత్ అధ్యక్షునిగా గెలుపొందారు. ఆ సమయంలో గొంటు పెద్ద యోగిరెడ్డి సర్పంచ్‌గా గెలుపొందడంతో మండల పరిషత్తు ఉపాధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారు. మండలాల వ్యవస్థ ఏర్పడిన మొదటి నాళ్లల్లో యోగి రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం ఒక రికార్డును తమ ఖాతాలో జమ చేసుకున్నట్లు పలువురు ఆనాటి పెద్దలు వివరించారు. యోగి రెడ్డి మరణం తీరని లోటని ప్రముఖులు వ్యక్తపరిచారు. అందరినీ పలకరిస్తూ కుల మత భేదాలు లేకుండా సోదరి బావంతో మెలిగే వ్యక్తి యోగిరెడ్డి అంటూ గ్రామస్తులు ప్రశంసాలు కురిపించారు.

# 30 ఏళ్లకు ఒక కొలిక్కి వచ్చిన ఎస్సీ వర్గీకరణ







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 2)**

30 సంవత్సరాలుగా సాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఇప్పటికీ ఒక కొలిక్కి వచ్చిందని ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇన్‌చార్జి జేపీ రాజు మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్ట బద్ధతి న్యాయమైనది అని దేశ అత్యున్నత సర్వోన్నత న్యాయస్థానం తెలిపిందన్నారు. కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం ఎంఆర్పిఎస్ నాయకులు ఈ సందర్భంగా ఆనందోత్సవాల నడుమ సంబరాలు చేసుకుంటున్నారన్నారు. 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసిన మాదిగ సోదరులు ఎన్నో కష్టాలనుభవించి నిర్బంధాలు కేసులు కోర్టులు అన్ని తిరిగి ఇన్ని అవాంతరాలు ఎదుర్కొన్నారన్నారు. నా మాదిగ జాతి ప్రజలు అంతరించిపోతారని దృఢ సంకల్పంతో ఎన్ని ప్రభుత్వాలు ఎన్ని ఆశలకు ప్రలోభాలు చూపించినా లొంగకుండా, తమ జాతి కోసం తమ కుటుంబాన్ని తమ ఆరోగ్యాన్ని లెక్కచేయక నిరంతరం కష్టపడి మాదిగ జాతికి సంక్షేమ విద్య, వైద్య రంగాల్లో తమ వాటా తమకు వచ్చే విధంగా పోరాటం చేసిన మందకృష్ణ మాదిగను మాదిగ జాతి వారు జీవించినంత కాలం మర్చిపోరని, ఎల్లప్పుడూ కృష్ణ మాదిగ వెంట ఉంటారని ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ జేపీ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మాదిగ అన్నారు. కనిగిరి నియోజకవర్గ సిఎస్ పురం మండలం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి బస్టాండ్‌లో దండోరా జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి బాణా సంచులు పేల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు ప్రతి ఒక్కరికి అందాలని పోరాటం చేసిన మహానుభావుడు బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. జూలై 7 1994 సంవత్సరంలో ఎన్నో ఆటుపోట్లు అవరోధాలు నిర్బంధాలు వచ్చిన ఎస్సీ వర్గీకరణ సాధిస్తే తమ జాతి ప్రయోజనం చేకూర్తుందని దృడ సంకల్పంతో చేపట్టిన ఈ యొక్క కార్యక్రమము 2004లో ఇవి చిన్నయ్య కోర్టులో వేసిన పిటిషన్‌తో ఆగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అన్ని రాష్ట్రాలకు పాకి అత్యున్నత న్యాయస్థానం హానరబుల్ జస్టిస్ వై వి చంద్ర చూడ్ ఆధ్వర్యంలో తీర్పు ఇవ్వడం అనేది ఈ జాతికి ఒక చారిత్రాత్మక విషయమని ఆయన అన్నారు ఈ రోజులలో ఉద్యమ నాయకులకి ఎమ్మెల్సీను, ఎమ్మెల్యేగా ఎంపీలుగా సీట్లు ఇస్తామంటే ఉద్యమాన్ని పక్కనపెట్టి వెళ్ళే నాయకులు ఎంతో మంది చూస్తున్నాము. కానీ కృష్ణ మాదిగ లాంటి దృఢమైన వ్యక్తి మాట మీద నిలబడే వ్యక్తి జాతి కోసం నిలబడి జాతి కోసం పాటుపడే వ్యక్తి మా యొక్క జాతిని ముందుకు తీసుకుపోయే వ్యక్తిగా నిలబడి జాతి సమస్యలను జాతి ప్రయోజనాల ఆశించి వారికి అన్ని ఫలాలు అందాలనే దృఢ నిశ్చయంతో చేసిన అలుపెరగని ఈ పోరాటం ఇప్పటికీ ముగిసినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని సిఎస్ పురం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు బలభద్ర శీను మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బెంజిమెన్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు ఆంటోనీ, మండల టిడిపి నాయకులు బలబద్ర రవి అన్నారు. వారు మాట్లాడుతూ 15% రిజర్వేషన్ వారి జనాభాకు తగినట్లుగా మాదిగల వారి ఉపకలాలు వారి జనాభా నిష్పత్తిలో అందడం లేదని, వారి సామాజిక పరిస్థితిని చట్టం విభజించాలని ప్రకృతి శీల సంస్థలు ఇదివరకే చెప్పటం జరిగిందన్నారు. అయితే 2000 నుంచి 2004 సంవత్సరం వరకు ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలు జరిపారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాదిగ పక్షాన నిలబడి ఆర్డినెన్స్ ద్వారా ఆ నాలుగేళ్లు ఈ జాతి ప్రజలను ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలలో ఏబిసిడి ప్రకారం వారికి మేలు చేశారని, అలాగే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి ప్రధానమంత్రి మోడీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలబద్ర రాంబాబు మాదిగ, బలబద్ర రమేష్ మాదిగ, బలబద్ర సునీల్ మాదిగ , అంగలకుర్తి పెద్దయ్య మాదిగ, సంగటి ప్రసాద్ మాదిగ, నాగయ్య మాదిగ, పురుషోత్తం మాదిగ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకేయూ వీసీ డీవీఆర్ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎస్ లా కళాశాల ఛైర్మన్ చంద్రమౌళి

### పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి నూతన వైస్ ఛాన్సలర్‌గా నియమింపబడి బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తిని మార్కాపురం సమీపంలోని పెద్దారవీడు లో ఉన్న ఎన్ ఎస్ లా కళాశాల ఛైర్మన్ ఎన్.చంద్రమౌళి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్ర మౌళి ప్రత్యేకంగా తయారు చేయించిన బోకేను ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తికి అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం చంద్ర మౌళి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం అభివృద్ధికి గత ఒకటిన్నర ఏడాది కాలం నుంచి యూనివర్శిటీ అధికారులు, అన్ని శాఖల అధిపతులు, ఉద్యోగులు, సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కొత్తగా ఏర్పడిన ఉమ్మడి కూటమి ప్రభుత్వం విశ్వ విద్యాలయం అభివృద్ధికి తప్పకుండా నిధులను మంజూరు చేస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం తాము అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తామని తెలియ జేశారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉద్యోగులు, సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ కళాశాలల యాజమాన్యాలకు, సిబ్బందికి నేరుగా, ఫోన్ ద్వారా కానీ సేవలు అందిస్తున్నారని చంద్ర మౌళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు పాల్గొన్నారు.

## అంతర రహదారులు... నరకానికి నకళ్లు అడుగడుగునా గుంతలతో తీవ్ర ఇబ్బందులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 2)**

పురపాలక పరిధిలోని అంతర్గత రహదారులు గుంతలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పురపాలక పరిధిలో 35 వార్డులుండగా 31 వేల నివాసాలు ఉన్నాయి. లక్షల వరకు జనాభా ఉన్నారు. గత పదేళ్లుగా పట్టణం విస్తరిస్తోంది. దీనికి తగ్గట్లు మౌలిక వస తుల కల్పనలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారు. పురపాలక పరిధిలో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. గుంతలతో నిండి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో కురిసిన భారీ వర్షాలకు, వాహనాల రద్దీ పెరగడంతో గుంతలు ఏర్పడ్డాయి. తాగునీటి పైపులైన్లు, కుళాయి కనెక్షన్లు, భవన నిర్మాణదారులు, ఇతర పనుల కోసం రహదా రులను ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. అనంతరం గుంతలను పూడ్చకుండా వదిలేస్తున్నారు. దీంతో అంతర్గత రహదారులపై వెళ్లేందుకు వాహనదారులు వణికిపోతున్నారు. తరచూ ప్రమా దాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని సున్నం బట్టలు, శివరాంపురం, కొండేపల్లి, మిట్టమీద పల్లి, గ్రామాలకు వెళ్లే రహదారి ఎక్కువగా ఈ పరిస్థితులు నెలకొన్నాయి. గత వైకాపా పాలనలో ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించడంతో పురపా లక పరిధిలో రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు. పురపాలక పరిధిలో కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు అంతంత మాత్రమే నిర్మాణం చేపట్టారు. పట్టణంలోని తదితర ప్రాంతాల్లో కొందరు తమ ఇళ్ల ముందు సీసీ రోడ్లపై ఇష్టానుసారం వేగనిరోధకాలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో వాహనాల రాకపోక లకు ఇబ్బందిగా మారింది. పురపాలక అధికారులు పన్నుల వసూళ్లపై చూపే శ్రద్ధ మౌలిక వసతుల కల్పనలో చూపడం లేదని ప్రజలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం.. రహదారుల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటుండటంతో తమ ప్రాంతంలోని రోడ్లు బాగుపడతాయని పుర ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.





# సోమిరెడ్డి కుటుంబంపై నిందలేయడమే కాకాణి దినచర్య

**ఇంకా ఓపెన్ కానీ సూరాయపాళెం డీసిల్టింగ్ పాయింట్‌లో 100 కోట్ల దోపిడా**

**అబద్ధాలు మాట్లాడటం కాకాణి జన్మహక్కు**

**ప్రజల సొత్తు దోపిడీలో ర్యాంకులిస్తే రాష్ట్రంలో రెండో ర్యాంకు కాకాణిదే**

**ఫస్ట్ ర్యాంక్ వాళ్ల బాసుదే**

**కుట్రపూరితమైన కాకాణి మాటలు చూసి సామాన్యులతో పాటు వైసీపీ నేతలు ఛీత్కరించుకుంటున్నారు**

**తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)**



కాకాణి గోవర్ధన్ రెడ్డి పనీపాట లేకుండా కరోనా ప్యాలెస్‌లో కూర్చుని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు అన్నారు. ప్రజల కోసం పనిచేసే వారిపై బురదజల్లడమే అజెండాగా పెట్టుకుని కుట్రలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. వైసీపీ పాలనలో దోపిడీకి పాల్పడిన వారికి ర్యాంకులు కేటాయిస్తే ఫస్ట్ ర్యాంకు జగన్మోహన్ రెడ్డిదయితే, రెండో ర్యాంకు కాకాణిదేనని ఎద్దేవా చేశారు. జనం సొత్తు దోచుకోవడంలో కాకాణికి పోటి, సాటి ఎవరు రాలేరన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మొన్నటి వరకు ఏం జరిగిందో, ఇప్పుడు ఏం జరుగుతుందో ప్రజలందరూ చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఇసుక, క్వార్ట్జ్, గ్రావెల్ లో వేల కోట్లు అడ్డంగా దోచేసిన కాకాణి ఈ రోజు శ్రీరంగ నీతులు చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. మొన్నటి వరకు పంచభూతాలను దోచేస్తూ గడిపి ఇప్పుడు అధికారులను విమర్శించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. మొగళ్లూరు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా క్వార్ట్జ్ కొల్లగొట్టి కోట్లు దోచేసిన విషయాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారన్నారు. వరదాపురం మైన్స్‌లో ఏం జరిగిందో జిల్లా ప్రజలే కాదు...రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. ఇంటి చుట్టూ గ్రావెల్ గుట్టలుగా తోలి వ్యాపారం చేసుకున్న సంగతి కాకాణి మరిచిపోయినట్టు నటించినా ప్రజలు మరిచిపోరన్నారు. అప్పుడు అంతా ఈ అధికారులు ఎక్కడున్నారో ఈ గోవర్ధన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. ఎవరో సొంత అవసరాల కోసం రెండు ట్రాక్టర్లలో ఇసుక తీసుకెళ్లడాన్ని రాద్ధాంతం చేయడం ఆయనకే చెల్లించిందన్నారు. అబద్ధాలు మాట్లాడటం గోవర్ధన్ రెడ్డికి జన్మ హక్కుగా మారిపోయిందన్నారు. 45 రోజుల్లో వందల కోట్లు సంపాదించారని నోటికొచ్చినట్టు మాట్లాడటం ఆయనకే చెల్లిందన్నారు. దోపిడీ అంటే రెండు ట్రాక్టర్లలో ఇసుక తీసుకెళ్లడం కాదు..వైసీపీ ప్రభుత్వ హయాంలో విరువూరు రీచ్ నుంచి వందల లారీల ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించడాన్ని దోపిడీ అంటారన్నారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు ఇసుకను అడ్డగోలుగా ఎగుమతి చేసిన గోవర్ధన్ రెడ్డి రెండు ట్రాక్టర్లను చూపి హడావుడి చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పంచభూతాలను అడ్డంగా దోచేసి కరోనా ప్యాలెస్ కట్టుకున్నాడని ఆరోపించారు. తరతరాలకు సరిపోయేలా దోపిడీ చేసి ఆర్జించిన చరిత్ర గోవర్ధన్ రెడ్డి..మా నాయకుడి గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. సూరాయపాళెంలో డీసిల్టింగ్ పాయింట్ మంజూరు కాకుండానే వంద కోట్లు దోచేశారని మాట్లాడుతున్నాడన్నారు. నిద్రలేస్తే సోమిరెడ్డి కుటుంబంపై నిందలేయడమే కాకాణి గోవర్ధన్ రెడ్డికి దినచర్యగా మారిపోయిందన్నారు. అదే సమయంలో మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజల కోసం ఏమి చేయాలని నిరంతరం తపిస్తున్నాడన్నారు. ఈ రోజు కూడా ఉదయం ఆర్.డబ్ల్యూఎస్, సాయంత్రం వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేయడమే అజెండాగా పెట్టుకున్నారన్నారు. ఎవరు అవినీతిపరులో, ఎవరు తమ కోసం తపిస్తున్నారో ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని గోవర్ధన్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. నిద్రలేస్తే నిందలేయడం, కుట్రలు చేయడం మాని నీకు చేతకాలేకపోయిన పొదలకూరు మండల అభివృద్ధి గురించి సలహాలైనా ఇవ్వాలన్నారు.

## డక్కిలి ప్రభుత్వాసుపత్రుల్లో డీఎల్ఏ టీఓ తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, డక్కిలి, ఆగస్టు 2)**

తిరుపతి జిల్లా డక్కిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా డిఎల్‌ఏటిఓ ఆకస్మాత్తు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డక్కిలి గవర్నమెంట్ హాస్పిటల్ కి సంబంధించి జూలై 18 నుండి పలు గ్రామాల్లో ఎల్‌సీడీసీ సర్వేల జరుగుతున్న నిమిత్తంగాను పలు గ్రామ ప్రజల ఆరోగ్యం పట్ల రక రకాల వ్యాధులతో బాధపడుతున్న కొంతమంది రోగులను, అదేవిధంగా ఒక గ్రామానికి సంబంధించిన కొంతమంది కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించి వారిని పరామర్శించి వాళ్లకు తగిన సలహాలు, సూచనలతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి,డిపిఎమ్ఓ రాజేంద్రప్రసాద్, ఫిజియోథెరపిస్ట్, డక్కిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బిందు ప్రియాంక, డాక్టర్ శ్రీహరి,డాక్టర్ కలయి సెల్వం, మెడికల్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి, టీవీ సూపర్వైజర్ నాగేశ్వరరావు, టెక్నీషియన్‌లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన విద్యాశాఖాధికారిగా కె శివ నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 2)**

ఉలవపాడు మండలంలో నూతన ఎంఈఓ 1గా ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె శివ నాగేశ్వరరావు శుక్రవారం విధులలో చేరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి ఒక్క స్కూల్లో పిల్లలు పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని పిల్లలను గౌరవంగా చూసుకోవాలని వారి భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ జర్నలిస్టు పిచ్చయ్య పుట్టినరోజు వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 2)**

యర్రగొండపాలెం మండలం షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక యువ జర్నలిస్టు పల్లెపోగు పిచ్చయ్య పుట్టినరోజు వేడుకలు శుక్రవారం యర్రగొండపాలెంలో సహచర జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ యువ జర్నలిస్టు పిచ్చయ్య ఆయన పని చేసిన పత్రికలో అనేక కథనాలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారం మార్గం చూపారని కొనియాడారు. హోదాల కోసం కాకుండా సామాజిక స్పృహ, సామాజిక భద్రత, సామాజిక బాధ్యత కోసం కృషి చేసేవారని కొనియాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ నిత్యం తాడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల వారికి బాసటగా నిలుస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. అంతేగాక సహచర జర్నలిస్టులకు బాసటగా నిలుస్తూ జర్నలిస్టులకు ఏమైనా సమస్యలు వస్తే వాటి కోసం పోరాడే వ్యక్తి అని పేర్కొన్నారు. అందుకే ఆయనను ఇటు అధికారులు, అటు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు గౌరవిస్తారని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించారు. సహచర జర్నలిస్టుల కు పంచి పెట్టారు. శాలువలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు షేక్ వలీసాహెబ్, ఉప్పలపాటి యేసేబు, గర్నెపూడి కోటేష్, మారపాకుల ఆంజనేయులు, ఆవుల యేసుబాబు, షేక్ నాసర్ వలి, ఎన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధి పై ముఖ్యమంత్రి చర్చ

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 2)**



వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి మాచర్ల నియోజకవర్గంలో ఉన్న జరగాల్సిన అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి సమస్యల గురించి, జరగాల్సిన అభివృద్ధి గురించి ముఖ్యమంత్రితో మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చర్చించారు.

## క్లోరినేషన్ తప్పని సరిగా చేయాలి

సర్పంచ్ తాటిపర్తి వనజ

మారుతున్న వాతావరణం సీజన్‌లో విజృంభించేవ్





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 2)

విషజ్వరాలు, దగ్గు, తదితర సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామ పంచాయితీలో ఇంటింటికీ పంపిణీ చేసే నీటిని తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని సర్పంచ్ తాటి పర్తి వనజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె దానిలో భాగంగా గ్రామపంచాయతీ పంపు హౌస్ ను సందర్శించారు. సర్పంచ్ వనజ ఇంటింటికీ సురక్షిత మంచినీటి పంపిణీలో ఎంత మోతాదులో క్లోరినేషన్ చేస్తున్నారు. ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది సుధాకర్,కోటి రెడ్డి ,బిల్ కలెక్టర్ రామయ్య, ప్రణయ్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చేదురి కన్నాకి బెస్ట్ టాలెంటెడ్ లీడర్షిప్ అవార్డు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)

హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, క్రీస్తులో సంపూర్ణత అవాంజెలికల్ మిషన్, మరియు విజయ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బెస్ట్ టాలెంటెడ్ లీడర్షిప్ అవార్డు 20 24 డాక్టర్ చేదురి కన్నాకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ పిడుగు విజయకుమార్, అలాగే కావలి మాజీ ఎమ్మెల్యే వందేరు వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ చేదురు కన్నా యొక్క సామాజిక సేవను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. డాక్టర్ చేదురి కన్నా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షునిగా, ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ పాస్టర్స్ అండ్ బిషప్స్ కౌన్సిల్ ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా, ప్రకాశం జిల్లా క్రిస్టియన్ మైనార్టీ మాజీ అధ్యక్షునిగా, జీఎల్ఐ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షునిగా, యర్రగొండపాలెం తెలుగు బాప్టిస్ట్ సంఘ మాజీ అధ్యక్షునిగా, సంఘ పెద్దగా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలు జరిగిస్తూ ఉన్నారు.

## జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి పై ఎమ్మెల్యే సోమిరెడ్డి సమీక్ష



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)

నెల్లూరు ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఆర్.డబ్ల్యూ.ఎస్, ఇరిగేషన్ అధికారులతో కలిసి అదానీ కృష్ణపట్నం పోర్టుతో పాటు పామాయిల్ ఫ్యాక్టరీల ప్రతినిధులతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలకు గతంలో జరిగిన నీటి కేటాయింపులపై చర్చించారు. పరిశ్రమలకు అవసరమైన నీటిని తరలించేందుకు చేపట్టాల్సిన పైప్‌లైన్ నిర్మాణంపై సమీక్షించారు. అనంతరం ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై సోమిరెడ్డి సమీక్షించారు. పొదలకూరులోని చిట్టేపల్లి తిప్ప వద్ద గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెగా వాటర్ ప్లాంటును వినియోగంలోకి తేవడంపై చర్చించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్దేశపూర్వకంగా మూలనపెట్టడంతో శిథిలావస్థకు చేరిన ప్లాంటు, డిస్ట్రిబ్యూటరీ యూనిట్లు, ట్యాంకర్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే సాధ్యా సాధ్యాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్రజలకు అందుబాటులో ఆదాల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)

మాజీ పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం నుంచి ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని శుక్రవారం ఆదాల క్యాంపు కార్యాలయం



ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం సాయంత్రం 4.30 గంటల నుండి నెల్లూరు రామ్మూర్తి నగర్‌లోని ఆదాల ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు (రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం) మాజీ ఎంపీ ఆదాల అందుబాటులో ఉంటారు.

# స్వీకరించిన ప్రతి అర్జీకి న్యాయం జరిగేలా చూస్తాం

- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక - 50 రోజుల్లో 10వేలకు పైగా గ్రీవెన్స్‌కు అర్జీలు


మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి











(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, ఆగస్టు 2)

ప్రజల నుంచి వస్తున్న అర్జీలకు న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చేపడతున్నామని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. గత 50 రోజుల్లో 10 వేలకు పైగా వినతులు అందాయని ఆయన పేర్కొన్నారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి.. గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. నాయకులు, అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన బిడ్డ చుండూరు కృష్ణతేజకు 90% అంగవైక్యలం ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని, కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్న తన బిడ్డయందు దయ ఉంచి దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి ముందు కృష్ణతేజ తండ్రి చుండూరి బాబు వాపోయారు. దీనిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెంటనే స్పందించిన పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకున్నారు. బాబు కుటుంబానికి టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. మేము టీడీపీకి చెందిన వాళ్లమని మా కొడుకు పూర్తి 100% అంగవైక్యలం ఉన్నా దివ్యాంగ పింఛన్ ఇవ్వడం లేదని చెప్పారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి సంతకం పెట్టించుకు రావాలని అధికారులు చెప్పగా.. ఆయన వద్దకు వెళితే సంతకం పెట్టలేదని.. పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం వాలే వీర నాగేశ్వరరావు వాపోయారు.. తన కొడుకు ఆరోగ్యం సక్రమంగా లేదని... తన కూమారికి పూర్తి అంగవైక్యలం పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని అసలు పట్టించుకోలేదని, అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించినందున తమ పై దయ ఉంచి సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించాలని అగ్నిగోల్డ్ బాధితులు వాపోతూ గ్రీవెన్స్ లో వినతి అందించారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు కు చెందిన ఆకుల నారాయణ విజ్ఞప్తి చేస్తూ... వైసీపీ నేతల దౌర్జన్యాలతో తాను ధాన్యం అమ్ముకోలేక పోతున్నానని.. వడ్డీలకు తెచ్చుకుని వడ్ల వ్యాపారం చేస్తున్న తాను వైసీనేతల దుర్మార్గం వలన తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని... దయచేసి ధాన్యం అమ్ముకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారానికి దారి చూపారు. ఏపీ ట్రాన్స్ కో నెల్లూరు సర్కిల్, 220 కేవీ ఆత్మకూరు, 220కేవీ రాచర్లపాడు, 132కేవీ వింజమూరు సబ్ స్టేషన్‌ల యందు తొలగించిన కార్మికులను తిరిగిని విధుల్లోకి తీసుకోవాలని బాధితులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి గొట్టిపాటి రవి హామీ ఇచ్చారు. మాకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని ఏపీసీఎన్ఎఫ్( ప్రకృతి వ్యవసాయం) సిబ్బంది వాపోరారు. 18 నెలలుగా తమకు జీతాలు రాలేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు తెలిపారు. బాపట్ల జిల్లా డీపీఎం జీతాలు అడిగే దుర్భాషలాడుతుందని తమకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను పరిక్షరించాలని ఆదేశించారు. వైసీపీ భూ కబ్జాల సమస్యలు, భూ ఆక్రమణ సమస్యలు, అర్హత ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ రాని వారు, విద్యుత్ లైన్ సమస్యలు, విద్యుత్ అధికారుల ఆగడాలు, కళాకారుల సమస్యలు ఇసుక పాలసీ, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ సమస్యలు, ట్రాన్స్‌ఫర్ ల కోసం ఉద్యోగులు ఇలా వందలాది మంది అర్జీ దారులు తమ వినతులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## సోమిరెడ్డి అండదండలతో సర్వేపల్లి నియోజకవర్గంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

ఇసుక రీచ్ నుండి ప్రతినిత్యం దాదాపు 60 నుండి 100 వరకు ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇసుక కొల్లగొడుతున్న ఇసుకాసురులు

అక్రమ రవాణాను అర్ధరాత్రి అడ్డుకున్న గ్రామస్తులు

సోమిరెడ్డి కొడుకు రాజగోపాల్‌రెడ్డితో నెలకు రూ.18 లక్షల ఒప్పందం కుదిరిందంటూ దౌర్జన్యానికి దిగిన తెలుగుదేశం నాయకులు

స్థానిక ప్రజలు గట్టిగా నిలదీయడంతో పలాయనం చిత్తగించిన ఇసుకాసురులు

సోమిరెడ్డితో చెప్పి ప్రశ్నించిన ప్రజల అంతు చూస్తామని, జైళ్లకు పంపిస్తామని హెచ్చరించిన ఇసుక స్మగ్లర్లు

మీడియాతో మాజీ మంత్రి కాకాణి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)

నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక అంతా భూటకమే.. వినియోగదారుని మీద పెనుబారం మోపారన్నారు. పేదవాడ్ని దోచుకునేందుకు, తెలుగుదేశం నాయకులు జేబులు నింపుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఇసుక విధానాన్ని తీసుకొని వచ్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, విరువూరు ఇసుక రీచ్ నుంచి రోజుకి 100 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిపోతుందన్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ రవాణాను గ్రామస్తులే అడ్డుకుంటున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై అధికారులు దొంగ కేసులు పెట్టి.. భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సోమిరెడ్డి అండదండలతో ఇసుక అక్రమంగా తరలిపోతుంది.. లోడ్ కి 5 వేల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులపై తెలుగుదేశం నాయకులు దాడికి ప్రయత్నం చేశారు.. ట్రాక్టర్ టక్కులను రీచ్ వద్దనే వదిలేసి టీడీపీ నేతలు పరారు అయ్యారన్నారు. టిడిపి నాయకుల బెదిరింపులకు భయపడకుండా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న విరువూరు గ్రామస్తుల ధైర్యాన్ని మెచ్చుకోవల్సిందేనన్నారు. సహజ వనరులను టీడీపీ నేతలు దోచుకుంటుంటే అధికారులు పట్టించుకోవడం లేదు.. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మైనింగ్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వానికి ఏడాదికి 790 కోట్లు ఆదాయం వచ్చింది.. సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నడూ జరగని విధంగా అవినీతి జరుగుతుంది.. దీని మీద చంద్రబాబు విచారణ జరిపిస్తే.. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు బాగోతం బయటపడుతుందన్నారు. చంద్రబాబు ర్యాంక్‌లు ప్రకటిస్తే.. అవినీతిలో సోమిరెడ్డికి నంబర్ వన్ ర్యాంక్ వస్తుందన్నారు. తెలుగుదేశం నాయకులు చేస్తున్న దోపిడీని ఆపకపోతే గ్రామాలకు గ్రామాలు రోడ్డెక్కుతాయి.. శాంతిభద్రతలకి విఘాతం కల్గుతుందన్నారు. ఇకనైనా అధికారులు మౌనాన్ని వీడి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న తెలుగు దేశం నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## విద్యార్థినిని తల్లిని చేసిన కామాంధులను అరెస్టు చేయాలి

ఆ కుటుంబానికి రిలీఫ్ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

రిమ్స్ సఖి సెంటర్ వద్ద దళిత నేత నీలం నాగేంద్రం డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)

కొత్తపట్నం మండలం మడనూరులోని కస్తూరిబా గాంధీ కాలేజీలో చదువుతున్న దళిత విద్యార్థిని బ్లాక్ మెయిల్ చేసి అత్యాచారానికి పాల్పడి తల్లిని చేసిన కామాంధులను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్ సఖి లో వైద్య చికిత్స పొందుతున్న గర్భ విచ్ఛిత్తికి గురైన దళిత విద్యార్థి గురించి సఖి కోఆర్డినేటర్ జ్యోతి సుప్రియను అడిగి విషయాలు తెలుసుకున్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కోయ ఎస్టి కుటుంబం ఉపాధి నిమిత్తం చీమకుర్తి మండలం మర్రి చెట్ల పాలెం గ్రామానికి 10 ఏళ్ల క్రితం వచ్చారు. తండ్రి కుటుంబ బంధాలను తెంచుకొని వెళ్లిపోయాడు తల్లి సంరక్షణలో బాలిక పెరుగుతూ కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈ క్రమంలో అద్దంకి మండలం శాంతినగర్ కాలనీకి చెందిన పేరుగ సైదుబాబు బాలికపై కన్నేసి కామ వాంఛ తీర్చుకున్నాడు. ఈ విషయాన్ని పసిగట్టిన అన్నపురెడ్డి వెంకారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు కూడా బాలికను బ్లాక్ మెయిల్ చేసి అత్యాచారం చేశారు. ఈ బాలిక కాలేజీకి వెళుతున్న ప్పటికీ కాలేజీ ప్రిన్సిపాల్ లెక్చరర్స్ తమ విద్యార్థిని డెలివరీ అయ్యేదాకా గమనించకపోవడం వారి శాస్త్రీయ విజ్ఞానానికి క్రమశిక్షణకు నిదర్శనం. ఈ బాలిక డెలివరీ అయిన తర్వాత చీమకుర్తి పోలీస్ వారు ఈ ఘటనను పోక్సో యాక్ట్, ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు కట్టారు. ఈ కేసులో మడనూరు కస్తూరిబా గాంధీ కాలేజీ ప్రిన్సిపాల్, సంబంధిత లెక్చరర్‌ను సస్పెండ్ చేయాలని ఈ బాదిత కుటుంబానికి రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సృజన్ మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు.

## విద్యుత్ స్తంభాలు లేక ప్రజల ఇబ్బందుల పై పట్టణ టిడిపి నాయకులు ప్రత్యేక దృష్టి




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 2)

పట్టణంలోని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఆజాద్ నగర్ ఎరుకల కాలనీ లో విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులపై పట్టణ టిడిపి నాయకులు ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ సందర్భంగా మాచర్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు పట్టణంలోని కరెంట్ ఆఫీస్‌లో విద్యుత్ అధికారి ఏడీఈ రామయ్యను కలసి సమస్యను వివరించారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. పట్టణ శివారు కాలనీ కాబట్టి తక్షణమే విద్యుత్ స్తంభాలు లాగి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం మాచర్ల డివిజన్ ప్రెసిడెంట్ షేక్ జానీ భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా నరసింహారావు తదితరులు ఉన్నారు.

# బుచ్చిలో మనుషులతో పాటు ఒక మృగం తిరుగుతుంది

## ఆ పసువుకి శిక్ష పడాలి
## జనసేన పార్టీ తరఫున ఇక్కడికి వచ్చా
## జనసేన నాయకులు గునుకుల కిషోర్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)**

బుచ్చి రాఘవరెడ్డి కాలనీలో అమానుషంగా నిర్బంధించి మహిళను వివస్త్రను చేసి విచక్షణారహితంగా కొట్టిన నగ్నంగా వీధిన వెంబడి పరిగెట్టిన దారుణమైన విషయాన్ని తెలుసుకొని జనసేన పార్టీ తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ మహిళను ఇంటివద్ద కలసి విచారించి భరోసా ఇచ్చారా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటరి మహిళలకు రక్షణ లేదా ..వరుసగా ఇది రెండోసారి బుచ్చి లో ఇటువంటి దారుణం జరిగింది. సభ్య సమాజం తలదించుకునేటట్లు జరుగుతున్న ఈ చర్యలను ఖండించాల్సిందేనన్నారు. విచక్షణారహితంగా మహిళను ఇలా క్రూరంగా హింసించడం నేరమన్నారు. నిందితులు ఎవరైనా వారిని కఠినంగా శిక్షలు పడేటట్టు సెక్షన్ ను పెట్టాల్సింది పోయి రేప్ కేసు ఒక్కటే తప్పితే మిగిలినవన్నీ సింపుల్ సెక్షన్స్ పెట్టారన్నారు. అయినప్పటికీ రేపు కేస్ కూడా అరెస్టు చేయవలసి ఉంది 27వ తేదీ నుంచి ఐదు రోజుల్లో గడుస్తున్నా ఇప్పటికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే నిందితుడుపై అటెంప్ట్ టు మర్డర్... అటెంప్ట్ రేప్... కిడ్నాప్ కేసుల సెక్షన్ లో పెట్టి నాన్ బెయిలు కింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయం తెలియగానే మా జనసేన జాతీయ మీడియా ప్రతినిధి జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక మహిళా ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఇటువంటి క్రూరమైన మృగాల చర్యలు ఖండించాల్సిందేనన్నారు. స్వాతంత్రం దాటి 75 సంవత్సరాలు గడిచిపోతున్న స్వాతంత్రం పూర్వపు బ్రిటిష్ వారి చేష్టలు ఇంకా కొంతమందిలో అట్లాగే మిగిలి ఉన్నాయి కారణాలు ఏవైనా కానీ







ఒక నడి వయస్కురాలు అయినా ఒక ఒంటరి మహిళను విస్తరణ చేసి నిర్బంధించడం కొట్టడం దారుణమన్నారు. నగ్నంగా పారిపోయి ఇంటికి వచ్చానని సిగ్గుతో ఒక తల్లి చెప్తుంటే ఎంతో ఆవేదన గురయ్యామన్నారు. ఇంత క్రూరమైన విషయాన్ని సింపుల్గా సెక్షన్లు పెట్టించి దోచులను తప్పించడం కూడా నేరమే ఈ విషయాన్ని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌కి హెూం మంత్రికి, అలాగే మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి దోషులు ఎవరైనా కఠినంగా శిక్షలు అమలు అయ్యేలా చూస్తామన్నారు.

# తల్లిపాలే పుట్టిన బిడ్డకు అమృతం





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 2)**

అమృతతుల్యమైన తల్లిపాల విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సీడీపీవో ఎం పద్మావతి అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం మండలంలోని పెద్ద బోయల పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా తల్లులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్వైజర్ కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ తల్లి పాల ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. భవిష్యత్తును నిర్దేశించే ఆరోగ్యవంతమైన యువత తల్లి పాల ద్వారానే సాధ్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని చెప్పారు. బిడ్డకు మొదటి టీకా తల్లిపాలేనన్నారు. తాగితే బిడ్డకు తాపిస్తే తల్లికి ఎన్నో విధాలైన ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చే వరకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే తాపించాలని, బిడ్డకు రెండు సంవత్సరాలు వయసు వచ్చినంత వరకు తల్లిపాలు ఇవ్వవచ్చునని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ముఖ్యంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలన్నారు. కాన్పు అయిన అరగంటలోపు తల్లిపాలు బిడ్డకు ఇచ్చేటట్లు ప్రోత్సహించాలని తెలిపారు. ముర్రుపాలలో బిడ్డకు ఉపయోగపడే అనేక పోషక విలువలు, వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కెవి సుబ్బమ్మ సర్పంచ్ వెంకట కోటయ్య అంగన్వాడీ కార్యకర్తలు వెంకటలక్ష్మి, కుమారి, ప్రభావతి, సుజాత, అంగన్వాడి ఆయా,ఈశ్వరమ్మ, ఆశా వర్కర్ ఆదిలక్ష్మి, సబ్ సెంటర్ సిబ్బంది ఏఎన్ఎం లక్ష్మి, రమాదేవి, మేరీ కుమారితో పాటు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# మోహన్...నేనున్నా... ఏం అధైర్య పడొద్దు

## ఆరోగ్య పరంగా నేను చూసుకుంటా
## పిల్లల చదువు భవిష్యత్‌కి నాది భరోసా
## 16వ డివిజన్ టీడీపీ నాయకుడు మురళీమోహన్‌ను పరామర్శించిన మంత్రి నారాయణ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 2)**



నెల్లూరు నగరం 16వ డివిజన్ టీడీపీ సీనియర్ నాయకుడు మురళీమోహన్ గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ... మురళీమోహన్ నివాసానికి వెళ్లారు. ఏం మోహన్ ఎలా ఉన్నావ్...ఆరోగ్యం ఎలా ఉంది...ఏం అధైర్య పడొద్దు... నేనున్నా... చూసు కుంటా... నీకు ఆరోగ్యపరంగా ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటానని...ఆ కార్యకర్తకి నారాయణ కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. ఈ నేపథ్యంలో...వారి కుటుంబ ధీన పరిస్థితిని చూసిన మంత్రి చలించిపోయారు. మీ ఇద్దరి ఆడ పిల్లల చదువు భవిష్యత్‌కు నాది భరోసా అంటూ...ఫ్రీ ఎడ్యుకేషన్ ఇప్పిస్తానని మురళీమోహన్‌కి హామీ ఇచ్చారు. దీంతో... మురళీమోహన్ కుటుంబం మంత్రి నారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని...ఏ కష్టమొచ్చినా తనను వచ్చి నేరుగా సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంత మంత్రి వెంట... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యా సంస్థ జీఎం విజయభాస్కర్‌రెడ్డి, 16వ డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి అజయ్, డివిజన్ అధ్యక్షుడు సాయి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం పోలీస్ ప్రథమ ప్రాధాన్యం

## సిఐ కె హాజరత్తయ్య

**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, ఆగస్టు 2)**

తీర ప్రాంత, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీస్ ప్రథమ ప్రాధాన్యం కావాలని సిబ్బందికి సింగరాయకొండ సిఐ కె.హాజరత్తయ్య పిలుపు ఇచ్చారు. సింగరాయకొండ సిఐగా ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసి పరిచయం చేసుకునేందుకు వచ్చిన సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి ఎస్సైలు, సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సింగరాయకొండ ఎస్ఐ శ్రీరాం తమ సిబ్బందితో కలిసి ముందుగా పోలీస్ పద్ధతి లో సిఐ కి లాంఛనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా టంగుటూరు ఎస్సై కూడా సిఐ కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి మార్గ దర్శనం చేస్తూ జిల్లా ఎస్పీ దామోదర్ మార్గదర్శనం లో ప్రజా పోలీసింగ్, సత్వర న్యాయం,పోలీస్ ప్రజా సంబంధాలు, నేరాల నివారణ, ముందస్తు సమాచారం, గంజాయి చెలామణి, నేరాలు, నేరస్తుల ముందస్తు సమాచారం సేకరిస్తూ ప్రతి ఒక్కరూ పోలీస్ గౌరవాన్ని కాపాడాలని సిబ్బందికి సూచించారు. ప్రజల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల ప్రజా ప్రతినిధులతో సమన్వయం సహకారంతో శాంతి భద్రతలు సజావుగా సాగేందుకు కృషి చెయ్యాలని సిఐ సిబ్బందిని కోరారు. సిఐగా భాధ్యతలు చేపట్టిన హాజరత్తయ్య ను పలువురు స్థానిక ప్రముఖులు, పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కలిసి స్వాగతం పలికారు.

# ఎస్సీ, ఎస్టీల ఉప వర్గీకరణ కోటా రాజ్యాంగబద్ధమే



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 2)**

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఉపవర్గీకరణ ఆమోద యోగ్యమేనని ఆయా వర్గాలలో అత్యంత వెనుకబడిన ఉప వర్గాల వారికి రాష్ట్రస్థాయిలో కోటాలో ప్రత్యేక కోటా కేటాయించవచ్చని ఏడుగురు సభ్యుల ధర్మాసనం గురువారం మెజారిటీ తీర్పును వెలువరించడం హర్షనీయమని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్సీ ,ఎస్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్ పెరికె మహేష్ బాబు పేర్కొన్నారు. ఎస్సీలలంతా ఒకే స్థాయిలో లేరని, అందులో సామాజికంగా, విద్య పరంగా మరింత వెనుకబడిన వర్గాలు ఉన్నాయని వాటిని పైకి తీసుకురావడానికి ఎస్సీ వర్గీకరణ చేయడానికి రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగానే ఆ అధికారం ఉందని చారిత్రాత్మక తీర్పులో పేర్కొంది. ఈ సందర్భంగా పెరికె మహేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏబిసిడి కేటగిరీలలో 1996-97లో రామచంద్రరావు కమిషన్ వేసి ఏబిసిడి వర్గీకరణ తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాత్ర కీలకమని ఆయన కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం ముందుకు నడిచి విజయం సాధించిందంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెచ్చిన చట్టమే కారణం. నాడు ఆయన వర్గీకరణ చేయకపోతే వేలాది ఉద్యోగాలు వచ్చేవి కాదు. విద్య అవకాశాలు దక్కేవి కాదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన చట్టాన్ని సుప్రీంకోర్టు సమర్ధించిందన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు న్యాయం, ధర్మం వైపే ఉంటారని మరోసారి రుజువైందన్నారు. ఈ సమయంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉండడం జాతి భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని పెరికె మహేష్ బాబు వ్యాఖ్యానించారు. 2004లో ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగల పక్షపాతిగా నిలిచారు. మరలా నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ ఆమోదించడం శుభపరిణామం. ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమ ఫలితంగా, తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో ,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీతో, సుప్రీంకోర్టు వర్గీకరణ అనుకూలంగా తీర్పునీయడం ఎంతో హర్షించదగ్గ విషయమని పెరికె మహేష్ బాబు అన్నారు.

# సమస్యలు పరిష్కరించండి ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 2)**

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండల పరిధిలో ఉన్న చిన్న పాండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ లావణ్య కి ఏఐవైఎఫ్ నాయకులు సి.మురళి. టి నాగార్జున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ ఇక్కడ పని చేస్తున్నటువంటి సిబ్బంది సమయపాలన పాటించడం లేదు ఇది పేరుకే 24/7 రాత్రి వేళలో ఎటువంటి వైద్య సిబ్బంది కూడా ఈ హాస్పిటల్ ఉండడం లేదు. సీజనల్ కాలంలో వస్తున్నటువంటి జబ్బుల పై ఎటువంటి అవగాహనలు వైద్యంపై ఎటువంటి సూచనలు కూడా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచడం లేదు సాక్షాత్తు ఎమ్మెల్యే చెప్పిన ఆదేశాలను కూడా లెక్కచేయని పరిస్థితి హాస్పిటల్లో నెలకొనీవుంది. ల్యాబ్ సౌకర్యం ఉంది అన్ని జబ్బులకు వైద్య సింటమ్స్ నిర్వహించాలి. రాత్రి వేళల్లో హాస్పిటల్ లో ఎమర్జెన్సీ కేసుల వల్ల స్టాఫ్ నర్స్ ఒకరిని నియమించాలి గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆశ వర్కర్ల ద్వారా ప్రజలకు జబ్బుల పై అవగాహనా లాంటిది ఏర్పాటు చేయాలి. వైద్య సిబ్బంది సకాలంలో వచ్చి రోగులకు, ప్రజలకు అందుబాటులో ఉండాలని హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# తల్లిపాల వారోత్సవాల పై అవగాహన ర్యాలీ



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 2)**

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్ర మైన తర్లుపాడు లోని స్థానిక ఎస్సీ కాలనీ లోని అంగన్‌వాడీ కేంద్రంలో మార్కాపురండివిజన్ ప్రాజెక్టు సిడిపిఓ పి సుశీల ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులతో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ సిడిపిఓ సుశీల మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు సుమారు 6 రోజులపాటు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లి పిల్లను నవమాసాలు మోసి ప్రసవించిన వెంటనే బిడ్డకు అందజేసే ఆహారం తల్లిపాలేనన్నారు. స్త్రీ గర్భం దాల్చిన తర్వాత, బాలింతప్పుడు ఎలాంటి పోషక పదార్థాలు తీసుకోవాలో తగిన సూచనలు తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపడం శ్రేష్టమన్నారు. తల్లిపాలు పుష్కలంగా ఉన్న ఎడల అలాంటి బిడ్డలకుఎలాంటి రోగాలు సంభవించమన్నారు. పిల్లల పట్ల తల్లులు తగిన జాగ్రత్త వహించాలన్నారు. పిల్లలను పెంచి పోషించే విషయంలో తల్లిపాత్ర ఆమోగమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్కృష్ణవేణి, సిహెచ్ జె తులసి ప్రసాద్, ఏ ఎన్ ఎంలు నాగేశ్వరమ్మ,రాధా,అంగన్వాడి కార్యకర్తలు లలిత, సత్యనారాయణమ్మ, శివ, నాశనమ్మ, అచ్చమ్మ, ఆశవర్కర్లునాగమణి, పుల్లమ్మ,రాజకుమారి, సుశీల, తల్లులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వాల్సిందే
## ఈవిటీ సింగ్ లకు పాల్పడితే క్రిమినల్ కేసులు బనాయిస్తాం
## ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తా,
## సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా హాజరత్తయ్య బాధ్యతలు స్వీకరణ




**(షణ్ముక వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 2)**

సింగరాయకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా శుక్రవారం హాజరత్తయ్య పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన అన్నారు. అలాగే అదేవిధంగా ఆకతాయిలు అల్లరి మూకలు రౌడీ షీటర్లు ఎవరైనా సరే మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన అసభ్యకరంగా పోస్టింగ్లు పెట్టిన వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా పోలీస్ యాక్ట్ రూల్స్ ప్రకారం చట్టపరంగా వారి పట్ల క్రిమినల్ కేసులు బనాయిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య అన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరు పాటించాల్సిందేనని ఆయన తెలిపారు. వాహనం తొలి ప్రతి డ్రైవర్ కచ్చితంగా లైసెన్సు పొంది ఉండాలని, అలాంటి వారే వాహనం నడపాలని ఆయన అన్నారు. అలాగే సర్కిల్ పరిధిలో ప్రతి గ్రామంలో తన క్రింది స్థాయి సిబ్బందిని వెంటబెట్టుకుని గ్రామాల వారీగా తిరిగి ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని ప్రజలతో కలిసి మెలిసి ఉండే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ కొనసాగిస్తామని చెబుతూ సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టిన హాజరత్తయ్య తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కందిని, పత్తి పంటలో అంతర పంటగా నాటితే మిత్ర పురుగుల సంతతి పెంపు

**పత్తి పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ బాలాజీ నాయక్**





**(షణ్ముఖవెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)**

మండలంలోని జమనపల్లి, కోలభీమునిపాడు గ్రామాలలోని ప్రస్తుతం సాగులో ఉన్న ప్రత్తి పొలాలను మార్కాపురం ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. పత్తి పైరులో పచ్చ దోమ, పెనుబంకలను గుర్తించడం జరిగింది. దాని నివారణకు ఎసిఫేట్ 300 గ్రాములు లేదా ఏసిటామిప్రిడ్ లేదా థైయోమిథాక్సమ్ 80 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి 10 రోజులకు మందులను మార్చుతూ పిచికారీ చేయాలని ఆయన రైతులకు వివరించారు. ప్రత్తిలో కలుపు , ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. అక్కడక్కడా ప్రత్తి పంటలో పేంకు పురుగులు కూడా ఆశిస్తున్నట్లు గమనించి, దాని నివారణకు క్లోరో పైరిపాస్ 250 మి.లీ ఎకరాకు వాడాలని ఆయన రైతులకు తెలిపారు. పత్తి పంట చుట్టూ జొన్న లేదా మొక్క జొన్న పంటలను 2-3 వరసలు నాటితే రసం పీల్చే పురుగులు ఆశించకుండా నివారించవచ్చని, ఆముదపు మొక్కలు పొలంలో ఎకరాకు 10 మొక్కలు నాటితే పొగాకు లద్దే పురుగు నియంత్రిచుకోవచ్చన్నారు.

కంది పంటను పత్తి పంటలో 5-6 వరసులకు ఒక వరుస అంతర పంటగా నాటినట్లయితే మిత్ర పురుగుల సంతతి పెంచవచ్చని, అదనపు ఆదాయమూ లభిస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, కొలభిమునిపాడు వేములకోట వ్యవసాయ సిబ్బంది సంధ్య, మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో శాంతి భద్రతలను పరిరక్షించండి

**ఎస్పీని దామోదర్‌ను కలిసి విన్నవించిన ఎమ్మెల్యే తాటిపర్తి**

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 2)**

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న దామోదర్‌ని యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల అరాచకాలు రోజు రోజుకు హెచ్చుమీరుతున్నాయన్నారు. పెద్దారవీడు మండలం మద్దులకట్ట పంచాయతీ చాట్లమడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ కార్యకర్తలు జడ రమేష్, నరేష్ ల పై దాడి చేసి గాయపరిచి వారిని హింసించడం జరిగిందన్నారు. గాయపడిన జడ్డా రమేష్, నరేష్‌లను మార్కాపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స చే ం ు ు ం చ ్ డ ్ ం జరుగుతుందన్నారు. ఈ విషయం పై ఎస్పీని కలసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని వెంటనే




# కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులకు బస్ పాస్‌లు, నోటు పుస్తకాలు, సిమెంట్ బెంచ్‌లు బహూకరణ









**(షణ్ముఖ వెలుగు, కొత్తపట్నం, ఆగస్టు 2)**

డాక్టర్ చాపల వంశీ కృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కొత్తపట్నం గ్రామంలో విద్యాభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం బీఎస్ఎం జెడ్పీ హైస్కూల్లో దూర ప్రాంత బాలికలు బడి మానకుండా చూడటం కోసం 120 మంది బాలికలకు ఉచిత ఆర్టీసీ బస్ పాస్ లను బహూకరించారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫొటోలతో ప్రత్యేకంగా తయారు చేసిన 500 నోటు పుస్తకాలను , సిమెంట్ బెంచ్ లను విద్యార్థుల కోసం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థు లందరూ మంచిగా చదువుకుని పుట్టిన ఊరికి, చదువుకున్న బడికి, కన్న తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచితంగా వైద్య సేవలు అందించబడుతుందని తెలిపారు. డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకోవడానికి మా వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, శ్రీదేవి, పిన్ని వెంకటేశ్వర్లు, చాపల చిరంజీవి, శ్రీరామ్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, పున్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టినరోజున మొక్కలు నాటిన గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 2)**

ప్రతి వ్యక్తి తనపుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణం నందు అతను పుట్టిన రోజు సందర్భంగా తను చదువుకున్న పూర్వ పాఠశాలైన సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, స్నేహితులతో కలసి మొక్కలు నాటారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "అమ్మ కోసం చెట్టు"అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. ఇది పచ్చదనం పెంచడంకోసం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొస్తుందని చెప్పారు. అందులో భాగంగానే మొక్కలు నాటామని ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు దోహదపడు తుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ సిస్టర్ పౌలిన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజు న కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. మా పాఠశాల పూర్వ విద్యార్థి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉన్నదని ఆమె అన్నారు. గుడ్ హెల్ప్ చైర్మన్ ప్రవీణ్ కుమార్‌కు పలువురు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మణికంఠ, ప్రిన్స్‌లూకా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఏకేయూ విసి ని మర్యాద పూర్వకంగా కలిసిన విశ్రాంత ప్రొఫెసర్లు

**పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘన సన్మానం**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)**

ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి నూతన వైస్ ఛాన్సలర్‌గా ఇటీవల బాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్ డివిఆర్ మూర్తిని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ రెక్టార్ ప్రొఫెసర్ వైపి రామ సుబ్బయ్య, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలా విభాగం ప్రొఫెసర్ విఆర్‌సి కృష్ణయ్య తదితరులు శుక్రవారం సాయింత్రం మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రొఫెసర్లు బోకేను ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తికి అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విశ్రాంత ప్రొఫెసర్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం అభివృద్ధికి గత కొంత కాలం నుంచి యూనివర్శిటీ అధికారులు, అన్ని శాఖల అధిపతులు, ఉద్యోగులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వి.సి. ప్రొఫెసర్ మూర్తితో విశ్రాంత అధ్యాపకులు కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూని వర్శిటీ సి.డి.సి.డీన్ డాక్టర్ డి.వేంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యోగాసనా ఎంపికలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)**

ఈ నెల 4వ తేదీన ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి యోగాసనా సెలక్షన్స్ ప్రకాశం జిల్లా ఒంగోలు పివిఆర్ మున్సిపల్ హై స్కూల్లో (బాయ్స్) ఉదయం 10:30 గంటలకు నిర్వహించబడతాయని ప్రెసిడెంట్ కే శివాజీ, కార్యదర్శి డిఎల్ కిరణ్మయి, ఉమ్మడిగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో ఎంపికైన వారు 49వ రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలకు వెళ్ళవలసి ఉంటుంది. ఈ ఎంపికలు అన్ని ఏజ్ కేటగిరీలకు జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి వారి పుట్టిన తేదీ సర్టిఫికెట్‌ను తీసుకొని రావాలన్నారు. దీంతో పాటు ఆధార్ కార్డు కూడా తీసుకు రావాలన్నారు. పూర్తి వివరాలకు 9030965970ను సంప్రదించాలన్నారు.

# తల్లిపాల పై అవగాహన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 2)**

మండల పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కరేడు సెక్టార్ ఆత్మకూరు వన్ అంగన్వాడి సెంటర్‌లో శుక్రవారం తల్లిపాల వార్షికోత్సవాలు కార్యక్రమం చేయడం జరిగింది. తల్లిపాల వార్షికోత్సవాలు ఆగస్టు ఒకటి నుంచి 7వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం జిల్లా స్థాయిలో ప్రాజెక్స్ స్థాయిలో అంగన్‌వాడీ సెంటర్లో జరుగుతుందన్నారు. ఈ ఏడాది తల్లిపాల వార్షికోత్సవంలో క్రాసింగ్ ది గోపి బ్రెచ్ ఫీడింగ్ సపోర్ట్ ఫోర్ ఆల్ ఉమెన్ అనే టీంతో జరపబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉలవపాడు సిడిపిఓ టి.అరుణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలకు సరైనవి ఏ ఇతర పాలు రావన్నారు. తల్లిపాలను ఏవిధంగాను తక్కువగా చూడకండన్నారు. మీ బిడ్డలకు ఆరోగ్యకరమైన ఆనందమైన జీవితాన్ని ఇవ్వండి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ సర్పంచ్ నాలం గోవిందమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం నాగ బక్షమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం ఆశ వర్కర్లు ఎమ్మెస్ కే తల్లులు పాల్గొన్నారు.

# చాగం చిన్నక్కకు నివాళు లర్పించిన వైసీపీ కనిగిరి ఇంచార్జ్ దద్దాల

**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 2)**

పీసీపల్లి మండలం గోపవరపుపల్లిలో సాక్షి రిపోర్టర్ సురేష్ నానమ్మ చాగం చిన్నక్క భౌతిక కాయాన్ని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. దేవుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపవరపు బోర్రారెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు మూలే రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ గుంటగాని భాస్కర్, లెక్కల కొండారెడ్డి, కోంద్రు నరసింహారావు, కేతినేని నాగేశ్వరావు, చెన్నయ్య, ఎర్రయ్య, నల్లగంగుల శ్రీను, బత్తుల శివకృష్ణారెడ్డి, చెరుకూరి అనిల్, గొబ్బిల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 2)**

30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాట ఫలితం వర్గీకరణను అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వటం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. వర్గీకరణ చట్టపద చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును అనుకూలంగా అంబేద్కర్ భవన్లో





శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం తీర్పుగా భావిస్తున్నామని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా ఇచ్చిన తీర్పు గౌరవిస్తున్నామని అన్నారు. వర్గీకరణ ఉద్యమం కోసం 1994 జులై 7న ఉమ్మడి ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడిందని అప్పటి నుంచి అలుపెరగని పోరాటం నిర్వహించిందన్నారు. ఎంతోమంది మాదిగలు ఉద్యమంలో ప్రాణాలు వదిలారని, వారికి ఈ తీర్పు అంకితం చేస్తున్నామని అన్నారు. మాల మాదిగల మధ్య వైరధామ్యాలను పక్కనపెట్టి అంబేద్కర్ కలలకన్న రాజ్యాంగ స్థాపన కోసం అందరం



కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగం వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకోవచ్చని చెప్పడంతో రాష్ట్రాలు కూడా ఆ విధంగా అడుగులు వేస్తున్నాయని అన్నారు. ప్రధానంగా పంజాబ్, హర్యానాలో వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేసి వారు కూడా సుప్రీంకోర్టుకు వెళ్లారని అందులో పంజా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి విజయాన్ని సాధించిందని అందుకు పంజా ప్రభుత్వాన్ని కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు వర్గీకరణ అనుకూలంగా తీర్పిస్తే మరల సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన సందర్భంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం మరలా అధికారంలో ఉందని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర